జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## దేశంలో మళ్లీ కరోనా బెల్స్

- ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు
- జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): దక్షిణాసియాలో కొవిడ్–19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా

మిగతా1 2లో..

## సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు

- ప్రత్యేక కోర్టులో ఈడీ సంచలన ఆరోపణలు
- నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ..

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ది

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 22 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 75 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:40 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# దద్దరిల్లిన దండకారణ్యం...



భారీ కాల్పులతో దండకారణ్యం మరోసారి దద్దరిల్లింది. ఛత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ జిల్లాల్లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో 27 మంది మావోయిస్టులు మరణించారు. ఇది మావోయిస్టులకు బిగ్ షాక్ అని చెప్పవచ్చు. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. 27 మంది మావోలు మరణించగా..మరికొంతమందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఈ ఆపరేషన్ లో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ డీఆర్జీ బలగాలు భారీగా పాల్గొన్నాయి. బుధవారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే.

## తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- ఎన్‌కౌంటర్‌లో 27మంది నక్సల్స్ మృతి
- అగ్రనేత నంబాల కేశవరావు హతం
- గణపతి తరువాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి
- భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని
- ఎక్స్ వేదికగా నంబాల హతంపై స్పందన

బీజాపూర్,మే21(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్తులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1. 5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు

మిగతా 2లో..



## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు

హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు.

మిగతా 12లో..

## పాలమూరు-రంగారెడ్డిలపై సీబీఐ విచారణ

నాగం కేసును కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్

మిగతా 12లో..

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో..

## దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత!

- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు
- పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు
- జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజలు!



న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం. ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో

మిగతా 12లో..

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
## రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మిగతా 2లో..



# నది జలాల పంపకాలలో తెలంగాణకి అన్యాయం

## కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం

- గత పాలకుల తీరుతో పదేళ్లు తెలంగాణ కి అన్యాయం జరిగింది
- మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు
- ఇరిగేషన్ స్కీం లలో భూ సేకరణచెసిన వెంటనే నష్ట పరిహారం
- చింతలపాలేం మండలం లో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి భూ సేకరణ జులై నాటికి పూర్తి చేయాలి
- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకం గా నామ కరణం

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్ మే 21 (ప్రజా జ్యోతి) గత ప్రభుత్వం నది జలాల పంపకాలలో తెలంగాణ కి అన్యాయం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియంలో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,

మిగతా 12లో..

## బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

- స్కూలు బస్సు లక్ష్యంగా పేలుళ్లు
- నలుగురు చిన్నారుల మృత్యువాత

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. పాకిస్థాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా

మిగతా 12లో..

## ఆపరేషన్ సిందూర్‌తో చైనాతో పాక్ మరింత బంధం

పాక్, చైనా కారిడార్ విస్తరణకు ఒప్పందం

న్యూఢిల్లీ,మే21(ప్రజాజ్యోతి): భారతదేశంతో ఉద్రిక్తత మధ్య, పాకిస్థాన్ చైనాతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిని పాకిస్థాన్ తన విజయాలలో ఒకటిగా భావిస్తోంది. వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు సహా అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి పాకిస్థాన్ అంగీకరించింది. పాకిస్థాన్

మిగతా 12లో..

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

## ఉరుములు, మెరుపులతో దంచికొట్టిన వాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం..
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం
- జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం



హైదరాబాద్,మే21(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్ నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్ ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలు చోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్ హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది.

మిగతా 12లో..

# సంపాదకీయం

## బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్-పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్గం÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టిపారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా- ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం.,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉ ప్పందించే ప్రయత్నం చేయరాదు.

## కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు

### కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
### ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
### కెసిఆర్‌కు నోటీసులపై కేటీఆర్ విమర్శలు

నల్లగొండ,మే21(ప్రజాజ్యోతి): నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక



దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ



మొదటిపేజీ తరువాయి..

ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు.

తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్దతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్య్రాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# దద్దరిల్లిన దండకారణ్యం..



మొదటిపేజీ తరువాయి..

అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు. ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చిచంపాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం బీజాపూర్-నారాయణ్‌పూర్ సరిహద్దుల్లో ఉందని, కొంతమంది ఉన్నత స్థాయి కేడర్లు కూడా మరణించారని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.మావోయిస్టుల సీనియర్ కేడర్ల ఉనికి గురించి నిఘావర్గాలు సమాచారం అందించాయని, నాలుగు జిల్లాల నుండి జిల్లా రిజర్వ్‌గార్డ్స్ ఆఫ్ పోలీస్ బృందాలు అభుజ్మద్ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. పోలీస్ బృందాలపై మావోయిస్టులు ముందుగా కాల్పులు జరిపారని అన్నారు. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా 50 గంటల పాటు గాలింపు కొనసాగిందని అన్నారు. ఇటీవల బీజాపూర్ కర్రెగుట్ట ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. 21 రోజుల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్ మే 11న ముగిసిందని, ఈ ఆపరేషన్‌తో మావోయిస్టుల అగ్ర నేతలు రక్షిత ప్రాంతాల నుండి మరో ప్రాంతానికి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. 'మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు.

# నంబాల కేశవరావు చరిత్ర..

నంబాల కేశవరావు 1955 ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా జియన్నపేట గ్రామంలో జన్మించారు. కేశవరావు తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయునిగా పనిశారు. కాగా తల్లి లక్ష్మీనారాయణమ్మ. వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వీరిలో వారిలో రెండో సంతానం కేశవరావు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో ఉన్నత పాఠశాల విద్య, టెక్కలి జూనియర్ కళాశాలో ఇంటర్ చదివారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంలో అక్కడికి వెళ్లి చేరారు. చిన్నప్పటి నుంచి ఆటల్లో చురుగ్గా ఉండే ఆయన కబడ్డీ అంటే ఎక్కువ ఇష్టపడేవారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి బీ.టెక్ పూర్తిచేసిన ఆయన అక్కడే ఎంటెక్ చదివారు. నంబాల కళాశాలలో చదువుతున్నప్పుడే విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించారు. కేశవరావు అన్న ఢిల్లీశ్వరరావు పోర్టుబ్లెయిర్ పోర్టు చైర్మన్‌గా పనిచేశారు. ఢిల్లీశ్వరరావు, కేశవరావు ఇద్దరూ మంచి కబడ్డీ క్రీడాకారులు.శ్రీకాకుళం సాయుధ భూపోరాట ప్రభావం తొలి నుంచి కేశవరావుపై ఉంది. 1970లోనే నక్సల్ ఉద్యమంవైపు ఆకర్షితులైన ఈయనకు తన జీవితంపై శ్రీకాకుళం రైతుల ఉద్యమం చెరగని ముద్రవేసినట్టు చెబుతారు. రాడికల్ ఉద్యమంలోని సూరపనేని జనార్దన్, జన్ను చిన్నా ప్రభావంతో కేశవరావు అటువైపు అడుగులు వేశారు. ఆర్ఈసీ విద్యార్థులతో సీపీఐఎంఎల్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య సమాలోచనలు సాగిస్తుండడం విద్యార్థులకు మార్గదర్శనం చేస్తుండడంతో సీతారామయ్యతో కేశవరావుకు సాన్నిహిత్యం పెరిగింది. ఇదే సమయంలో మరో సీపీఐ (ఎంఎల్) నాయకుడు కేజీ సత్యమూర్తితోను సమాలోచనలు సాగిస్తూ వస్తున్న కేశవరావు 1976లో పీపుల్స్ వార్ పార్టీలో చేరారు. నాటి నుంచి నేటి వరకు విప్లవ ఉద్యమంలోనే తన జీవితాన్ని అర్పించారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పారు. 1980లో పీపుల్స్ వార్ పార్టీ గెరిల్లా జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. కేశవరావును విశాఖపట్నం-తూర్పు గోదావరి జిల్లాల సరిహద్దులోని మన్యం ప్రాంతానికి ఇన్‌ఛార్జిగా నియమించింది. పీపుల్స్ వార్ ఈస్ట్ డివిజన్ బాధ్యునిగా కేశవరావు వ్యవహరించారు. గిరిజనులతో కలిసి ఉద్యమ కార్యకలాపాలు నిర్వహిస్తుండగా పోలీసులు కేశవరావుపై నిఘా పెట్టారు. 1980లో శ్రీకాకుళంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (%=ాఖ%) అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ (%ాదీవూ%) అనే రెండు విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ జరిగినప్పుడు ఒక్కసారి మాత్రమే అరెస్టు చేశారు. కొద్దిరోజులకే బెయిల్‌పై విడుదలైన నంబాల ఆ తర్వాత పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇన్నేళ్లలో ఇప్పటివరకు కేశవరావును ఎప్పుడూ పోలీసులకు చిక్కలేదు. 1987 చివర్లో కేశవరావు విశాఖపట్నం వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందడంతో మాటువేశారు. మద్దిలపాలెం సమీపంలో కేశవరావును పట్టుకునేందుకు ప్రయత్నం చేసినా క్రీడాకారుడు, ఆరడుగుల పొడవు వ్యక్తి కావడంతో పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నారు. ఈస్ట్ డివిజన్‌కు గంగన్న పేరుతో కార్యదర్శిగా పనిచేసిన కేశవరావు మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లా, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా, ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని



ఆదిలాబాద్ జిల్లా ఈ నాలుగు ప్రాంతాలను కలుపుతూ దండకారణ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కేశవరావు ఇన్‌ఛార్జ్ కాగా కోటేశ్వరరావు, కటకం సుదర్శన్ సభ్యులుగా ఉండేవారు. దేశంలో బలమైన రెండు సాయుధ మావోయిస్టు గ్రూపుల్లో ఒకటైన మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ (ఎంసీసీ), పీపుల్స్ వార్ విలీనమై 2004 సెప్టెంబర్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)గా ఆవిర్భవించిన తర్వాత కూడా అదే పదవిలో కొనసాగారు. వయోభారం, అనారోగ్యంతో 2016లో గణపతి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్న తర్వాత ఆ స్థానంలో కేశవరావు బాధ్యతలు చేపట్టారు. 1987 బస్తర్ అడవుల్లో మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్జీ, మల్లుజోల వేణుగోపాల్, మల్లా రాజిరెడ్డిలతో కలిసి లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం మాజీ సభ్యుల బృందం నుంచి ఆకస్మిక దాడుల వ్యూహాలు, జెలటిన్ నిర్వహణలో శిక్షణ పొందారు. తర్వాత కాలంలో గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో సిద్ధహస్తుడిగా పేరు తెచ్చుకున్నారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో ఒకరైన కేశవరావు పీపుల్స్ వార్ గ్రూప్ పేరు సీపీఐ మావోయిస్టుగా మార్చగా ఆ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. మావోయిస్టు పార్టీ వ్యూహాత్మక నిర్ణయాల్లో కీలకపాత్ర పోషించిన కేశవరావు 2018లో గణపతి రాజీనామాతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.మావోయిస్టు పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగిన నంబాల కేశవరావు 2010 ఏడాది ఛత్తీస్‌గఢ్ దంతెవాడలో 76 మంది జవాన్ల మృతి ఘటన, 2019 మహారాష్ట్ర గడ్చిరౌలిలో 15 మంది భద్రతా సిబ్బంది మరణించిన దాడులకు పథకరచన చేశారనే అభియోగాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం పార్టీ నేత కిడారి సర్వేశ్వరరావు హత్య వెనక నంబాల కేశవరావు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. జీరామ్ ఘాటి దాడిలో చత్తీస్‌గఢ్ మాజీమంత్రి మహేంద్ర కర్మ, ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నేత నంద్‌కుమార్‌పటేల్ సహా 27 మంది మరణించిన దాడికి ఆయనే సూత్రధారి అనే ఆరోపణలు ఉన్నాయి.గెరిల్లా యుద్ధం, ఐఈడీల వినియోగంలో సిద్ధహస్తుడిగా పేరొందిన కేశవరావు భద్రతా బలగాలకు సవాలుగా మారారు. దేశ దర్యాప్తు సంస్థలు ఆయన పేరును మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చాయి. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో ఆయనపై కోటిన్నర రూపాయల రివార్డు ఉంది. 2024 ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టులను హతమార్చగా ఆ ఏడాది చేపట్టిన అనేక ఆపరేషన్లలో కేశవరావు కోసం విస్తృతంగా గాలించాయి. ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో గుర్తించిన మావోయిస్టుల బంకర్‌లో కేశవరావు ఉండొచ్చని అనుమానంతో భద్రతా బలగాలు విస్తృత గాలింపు చేపట్టాయి. కొంతకాలం నుంచి కేశవరావు ఆరోగ్యంపై పలు ఊహాగానాలు వస్తుండగా ఇప్పుడు భద్రతా బలగాలతో ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు.

## దేశంలో మళ్లీ కరోనా బెల్స్

మొదటిపేజీ తరువాయి..

సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

## సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు

మొదటిపేజీ తరువాయి..

పొందారని పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ది పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో




మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

**CHANGE OF NAME**

I, **NASREEN BEGUM** W/o MD. ABED BABA, age: 41 years, R/o H.No: 8-3-169/667, Borabanda, Hyderabad, PIN-500018, Telangana State, India, do hereby solemnly affirm and state on oath as under:

1. That originally my name is **NASREEN BEGUM**
2. That my name has been wrongly mentioned on my passport **No. M9286428** as **NASREEN** DUE TO OVERSIGHT.
3. That my correctly acceptable name is **NASREEN BEGUM** as per my Aadhar Card No. 3769 7773 3988.

**VERIFICATION:**

I, **NASREEN BEGUM** above named deponent do hereby verify that the contents in paras 1 to 3 above are true and correct to the best of my knowledge.

Deponent
**NASREEN BEGUM**

# ట్రాఫిక్ నియంత్రణ లేక ఇక్కట్లు

**నిబంధనలు పాటించని వాహన చోధకులు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 21, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుంది .దీనిపై సరైన నియంత్రణ లేక అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు .నిర్మల్ జిల్లా కేంద్రంగా ఏర్పాటైనప్పటినుండి ఈ ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మల్ పట్టణంలో ఉండడంతో ఆయా పనుల మీద వచ్చే ప్రజలతో రద్దీ మరింత పెరుగుతుంది . పట్టణ జనాభా లక్ష పైచిలుకు ఉండడం దీంతోపాటు వివిధ మండలాలనుంచి వచ్చే ప్రజలతో రద్దీ నానాటికి పెరిగిపోతుంది. ఫలితంగా ట్రాఫిక్ సమస్య పెరిగి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ని ఏర్పాటు చేసారు. కాని వాహన చోధకులు నిబంధనలను పాటించకుండా కొంతమేర నిర్లక్ష్యం చేస్తున్నారు. సిగ్నల్స్‌ని గమనించకుండా ఇష్టా రీతిన వాహనాలను నడుపుతుండడం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతం మంచిర్యాల చౌరస్తా ,ఈద్గావ్ చౌరస్తా పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. బస్టాండు,మంచిర్యాల చౌరస్తా ఈద్గావ్ చౌరస్తాలలో ఆటో చోదకులు నిబంధనలకు విరుద్ధంగా తమ ఆటోల నిలుపుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచిర్యాల చౌరస్తాలో బైంసా ఖానాపూర్ వైపు వెళ్లే బస్సులను సైతం సరిగ్గా సిగ్నల్స్ మలుపు వద్దనే ప్రయాణికుల కోసం ఆపుతుండడంతో అనేకసార్లు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది .ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని ఈ కూడళ్లలో బస్సులను సరిగ్గా





సిగ్నల్స్ మలుపువద్ద కాకుండా కొంత ముందుకు ఆపినట్లైతే సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని పలువురు అంటున్నారు. ఉదయం సాయంకాలము పాఠశాల బస్సులు ఉద్యోగుల రాకపోకలతో ఈ ప్రధాన కూడళ్లలో రద్దీ మరింత ఎక్కువగా కనిపిస్తుంది ఉదయము సాయంత్రం వేళల్లో విధిగా ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటే రద్దీ సమస్య తగ్గి ప్రమాదాలు కాకుండా ఉంటాయి.

## బెల్లంపల్లిలో పాత్రికేయులకు సత్కారం

**– మోడీ క్యాంటీన్ నిర్వాహకురాలు నల్లుల సంగీత (న్యాయవాది) ఆధ్వర్యంలో**







**బెల్లంపల్లి,మే 21(ప్రజాజ్యోతి) :** ఆపరేషన్ సింధూర్ ఘనవిజయం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని మోడీ క్యాంటీన్ నిర్వాహకురాలు నల్లుల సంగీత (న్యాయవాది) ఆధ్వర్యంలో పాత్రికేయులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది సంగీత మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను ఎండకడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమించే పాత్రికేయులను సత్కరించడం గొప్ప అవకాశముగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోమాస కమల, ఉప్పులేటి స్రవంతి, ముడిమాడుగుల శ్రీనివాస్, ఉపేందర్, రాజేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల ఉపశమనానికి దూరం శిక్షణ పోషకుల సమావేశంతో వేసవి ప్రణాళికకు బ్రేక్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 21, (ప్రజాజ్యోతి) :** విద్యా సంవత్సరం అంతా కూడా విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేసే ఉపాధ్యాయులకు వేసవి సెలవులు ఉపశమనాన్ని కలిగిస్తాయి. సంవత్సరాంతం పాఠశాల వివిధ కార్యక్రమాలతో యాంత్రికంగా గడిపిన ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యులతో వేసవి సెలవులలో పిల్లాపాపలతో ఆనందంగా గడపడానికి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటారు.కానీ ఈ వేసవి సెలవులలో ఎస్ సి ఈ ఆర్ టి మార్గదర్శకాలకు అనుగుణంగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టుల వారిగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. దీంతో పాటు గత రెండు వారాలుగా ప్రతి శుక్రవారం ఆయా పాఠశాల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు .ప్రతి శుక్రవారం ప్రధానోపాధ్యాయులతో సహా ఉపాధ్యాయులు అందరూ వారి వారి పాఠశాల హాజరై గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వచ్చే విద్యా సంవత్సరానికి తాము తీసుకుంటున్న చర్యలను అధిగమించనున్న సవాళ్లను వివరించాలి .వేసవి సెలవులలో పిల్లాపాపలతో ఎక్కడ ఉన్న ప్రతి శుక్రవారం పాఠశాలకు హాజరు అవుతుండడంతో ఉపాధ్యాయుల వేసవి సెలవుల ఉపశమనానికి కొంత ఆటంకం కలుగుతుందని పలువురు ఉపాధ్యాయుల ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో పాటు విషయాల వారిగా నడుస్తున్న శిక్షణ తరగతులకు వరుసగా ఐదు రోజులపాటు హాజరవుతుండడంతో ఈ విద్యా సంవత్సరం వేసవి సెలవులలో సగం రోజుల వరకు ఉపాధ్యాయులు విధుల్లోనే ఉన్నట్లు అవుతుంది ముందస్తుగా వేసవి సెలవులు గడపడానికి ప్రణాళికను సిద్ధం చేసుకున్న ఎందరోమందు ఉపాధ్యాయులు శిక్షణ తరగతులు పోషకుల సమావేశం తో తమ ప్రణాళికలను రద్దు చేసుకున్నారు. వాస్తవానికి జూన్ 12న పాఠశాలలు పున ప్రారంభం కావాల్సి ఉంది కానీ విద్యాశాఖ జూన్ 6 నుండే బడిబాట కార్యక్రమాన్ని రూపొందించి రోజువారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు .జూన్ 6 నుండి ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు అవుతుంది. ఫలితంగా ఈ యేడు వేసవి సెలవులను తమ పిల్లాపాపలతో గడపడానికి సద్వినియోగం చేసుకోలేకపోయామని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి మంత్రి సీతక్కతో కలసి నివాళులర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 21 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని ప్రజా భవనంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సీతక్కతో కలసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క మాట్లాడారు.భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో టెక్నాలజీ ను చేరవేయడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విశేష సేవలు అందించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ... పేదలు, మహిళలు, యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కాంగ్రె పార్టీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజివ్ గాంధీ వర్ధంతి

**– సేవలు మరువలేనివి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్**





**ఖానాపూర్ మే 21( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి మారుమూల ప్రాంతాల్లో టెక్నాలజీ ను చేరవేయడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విశేష సేవలు అందించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తామని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు షబ్బీర్ పాషా యూసుఫ్ ఖాన్,కడర్ల గంగ నర్సయ్య, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్,షౌకత్ పాషా,కావలి సంతోష్,జహీర్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ నాయకులు సచిన్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణోత్ గోవింద్, లక్ష్మి పతి గౌడ్, నయీమ్,వాసే ఖాన్, తోట సత్యం,అశోక్,గూడాల రాజన్న,ఎల్.రమేష్,శారు, సయ్యద్ ఆయ్యుబ్, బి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి నకిలీ ఎస్సీ సర్టిఫికెట్‌పై విచారణ జరిపించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 21 ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న (డిఎడి)గా నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందారని అనేక ఆరోపణలు వస్తున్న క్రమంలో కెవిపిఎస్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ అధికారిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి పత్రం సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా (డిఎడి) విధులు నిర్వహిస్తున్నారు. అయితే తాను ఎస్సీ అని ఉన్నత అధికారులను నమ్మించి ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అతని కులం పేరు ఎక్కడ ప్రస్తావించకుండా చాలా రహస్యంగా గోప్యంగా ఉంచుతూ తన అసలు కులం బయటపడకుండా కప్పిపుచ్చుతున్నారని నకిలీ ఎస్సీ గా చలమణి అవుతూ తన కిందిస్థాయి అధికారులను ఎస్సీ కులం పేరుతో దుర్భాషలాడుతున్నారని విన్నవించారు అయితే తాను ఎస్సీ అంటూ రాష్ట్రంలో ఉన్న అధికారులను తప్పుతవ పట్టిస్తున్నాడు సదురు అధికారి ఒకే చోట పది సంవత్సరాల పైగా విధులు నిర్వహిస్తూ ఎప్పుడు కూడా తన విధుల్లో భాగంగా ఫీల్డ్ విజిట్ కి వెళ్ళిన దాఖలాలు లేవు పైగా క్రింది స్థాయి పనిచేసే ఉద్యోగాలపై తన పెత్తనం చెల్లాయిస్తూ మానసికంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అధికారిపై పూర్తి విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వాటితోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అ ఉద్యోగి పై విచారణ జరిపిస్తామని విచారణ చేపట్టి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గోడిసెల కార్తీక్



డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జాడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో భారీగా పోలీసుల బదిలీ

**– 66 సివిల్ కానిస్టేబుల్ 29హెడ్ పీసీ 6ఎ ఎస్ఐలు – ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో భారీగా పోలీసుల బదిలీ నిర్వహించినట్లు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిళా తెలిపారు జిల్లాలో గల 66 మంది సివిల్ కానిస్టేబుళ్లు 29 మంది హెడ్ కానిస్టేబుల్ 6 మంది ఏఎస్ఐలకు స్థాన చలణం కల్పించినట్లు తెలిపారు బదిలీ ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించామని ఇందులో హెడ్ కానిస్టేబుళ్లు ఆరు సంవత్సరాలు తర్వాత ఇప్పటివరకు బదిలీ కానీ నాలుగు సంవత్సరాలు ఒకే చోట సర్వే చేసిన వారిని మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్ఐలను నిబంధన ప్రకారం బదిలీ చేశామన్నారు పారదర్శకంగా జరిగిన ఈ బదిలీ ప్రక్రియను పోలీసులు ప్రశంసించారని ఎస్పీ తెలిపారు

## మాలి సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు





**వాంకిడి, మే 21(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు ఎంగలి రాకేష్ జన్మదిన వేడుకలను మాలి సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా మాలి సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు ఆధ్వర్యంలో వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైలీ క్రికెట్ యూత్ అధ్యక్షులుగా, బి ఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులుగా యువతకు ఎంతో ఆదర్శప్రాయంగా తాను చేసిన సేవలను కొనియాడారు, ఎంగలి రాకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంగం నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు ఆశితోష్, సంతోష్, చిప్ప సాయి, శివ, దిలీప్, సోను. తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 339వ సారి అన్నదాన కార్యక్రమం

**– పుట్టినరోజు సందర్భంగా అన్నదానం**



**బెల్లంపల్లి, మే 21(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 339 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 339 వ సారి దాత శ్రీ అక్కు రాజు పుట్టినరోజు సందర్భంగా రాజు రిఫ్రిజిరేషన్ వర్క్స్, బెల్లంపల్లి గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దాత అక్కు రాజు మరియు జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విద్యా వైపు దృష్టి సారించాలి

**– ఆశ్రమ, గురుకుల పాఠశాలలను అప్గ్రేడ్ చేయాలి :**

**– రాష్ట్ర పంచాయతీ రాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తొ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**







**ఖానాపూర్ మే 21 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని కొమరం భీం ఆదివాసి భవనంలో బంజారాహిల్స్ లో నిర్వహించిన అకాడమిక్ సక్సెస్ మీట్‌లో మంత్రి సీతక్క తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని లక్ష్య సాధన కృషి చేయాలన్నారు.రాష్ట్రంలోని విద్య వ్యవస్థను బలోపేతం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అప్గ్రేడ్ చేయాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.అధికారులు పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రంగా సక్సెస్ మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మంత్రి తో కలసి ఇటీవల 10వ,ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జిసిసి చైర్మన్ తిరుపతి,ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి ఏ.శరత్ కుమార్,ఉన్నత అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై డిబిఎల్ నిర్లక్ష్యం





**వాంకిడి, మే 21(ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మిషన్ భగీరథ పనుల కోసం తవ్విన గుంతలను పూడ్చి వేయకుండా , పెద్ద సొరంగం ఏర్పడి, ప్రమాద అంచులలో ఉండడంతో నిత్యం దినసర అవసరాల కోసం వస్తున్న గ్రామస్తులకు ఇబ్బందిగా మారింది, జాతీయ రహదారిపై డిబిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్టాండ్ సమీపంలో గుంతను పూడ్చివేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన గుంతలో చెత్తాచెదారం , చేరి, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఇప్పటికైనా మిషన్ భగీరథ కోసం ఏర్పాటుచేసిన గుంతను పూడ్చి వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. లేని ఎడల డిబిఎల్ కంపెనీపై, చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి




**వాంకిడి, మే 21(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న , భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతిని గనక నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వాళ్ల కోసం అహర్నిశలు కృషి చేసిన భారతరత్న రాజీవ్ గాంధీ స్ఫూర్తితో పనిచేస్తామని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జాబోరె గణేష్, టౌన్ అధ్యక్షులు మండోకోరా అనిల్, ప్రచార కార్యదర్శి సామేల, రమేష్, కాంగ్రెస్ నాయకులు సోమ, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ఉపాధ్యాయుల శిక్షణ

గద్వాల మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల20 నుండి 24 వరకు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫండేషనల్ లిటరసీ అండ్ న్యూమరాసి ఐదు రోజుల శిక్షణ రెండవ రోజు కొనసాగింది.కేటీ దొడ్డి మండలం శారద ఇంగ్లీష్ మీడియం హై





స్కూల్ కుంట వీధి గద్వాల నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించారు.ఈ ఐదు రోజుల శిక్షణకు 8మంది ఎమ్మార్పీ లను నియమించడం జరిగింది.మండలంలోని 80 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఆర్ సి సి ఓ లు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 21 (ప్రజా జ్యోతి):
రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతి పై అధికారులతో సమీక్ష



నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం 126.34 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజక వర్గానికి రూ. 72.03 కోట్లు మంజూరు కాగా 15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి 14.00 కోట్లు మంజూరు కాగా 3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో 4334 మంది దరఖాస్తులు చేసుకోగా 9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ. 22.19 కోట్లు మంజూరు చేయగా 5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ శాఖలకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మే చివర నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలి : కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ మే 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
మున్సిపాలిటీ పరిధిలో వర్షాల వలన వర్షపు నీరు నిలిచి లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబ్ నగర్ లో షాషా గుట్ట లో వర్షపు నీటి కాల్వను నగర పాలక సంస్థ,పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి పరిశీలించారు.రాబోవు వర్షాకాలంలో వర్షాల వలన ముంపు ప్రాంతాలు



జలమయం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షపు నీటి కాల్వ మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాల వలన ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈ.ఈ మనోహర్ తదితరులు ఉన్నారు

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, డ్రైవరు మృతి

గద్వాల మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి): కర్ణాటక రాష్ట్రంలో ప్రమాదం జరిగింది.ఒకే కుటుంబంలోని నలుగురు గద్వాల్ వాసులు మృతి చెందారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే



కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో కారు,ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్,ఆయన భార్య పవిత్ర, అభిరామ్,జ్యోత్స్నతో పాటు,కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా,భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భాస్కర్ పట్టణంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులతో గద్వాల్ బీసీ కాలనీలో నివసిస్తున్నారు.

# దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీ

### జడ్పీ మాజీ చైర్ పర్సన్ సరితమ్మ

గద్వాల మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నవ భారత నిర్మాత,భారతరత్న దివంగత



ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్.కేశవ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు.
అనంతరం సరితమ్మ మాట్లాడుతూ,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు,పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని,దేశ సౌభ్రాదృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు.వారి స్పూర్తిగా నేడు తెలంగాణ



రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో అభివృద్ధి జరుగుతుందని,ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ,నిరుద్యోగ యువతకు యువ వికాసం,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సర్వీసు,రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్,ఖాలీం,పటేల్ శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,కరాటే సత్యం,దడవాయి నర్సింహులు,జనార్ధన్ రెడ్డి,తిమోతి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,కౌసర్ బేగ్,సతీష్,కీఫాయిత్,చేపల చిన్న,ఇలియాస్,మనోజ్, కృష్ణమూర్తి,జంగం శేఖరయ్య,నారాయణ లక్ష్మణ్,తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు సైతం గడపగడపకు ప్రభుత్వ పథకాలు

### కాంగ్రెస్ తోనే సర్వతో ముఖాభివృద్ధి

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 21 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు



పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 503 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఆయన అన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు. పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే వాక్యానించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ, రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పీసీసీ సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**మహబూబ్ నగర్ మే 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి మండలంలోని గంగాపూర్, కొడుగల్ గ్రామం లలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం (పి. ఏ.సి.ఎస్) ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం లలో రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం పరీక్షించారు. జడ్చర్ల మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బాదేపల్లి ద్వారా గంగా పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను త్వరగా కొనుగోలు కేంద్రంకు టాగ్ చేసిన రైస్ మిల్లకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి ధాన్యానికి క్రమ పద్ధతి లో టోకెన్ లు అంద చేసి కొనుగోలు చేసిన వెంటనే రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ప్రతి రోజూ ఎన్ని లారీలు రవాణా చేయుటకు ఏర్పాటు చేశారని అడిగారు. 6 లారీల ద్వారా ధాన్యం రవాణా చేస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు ఇంకా కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు ఉన్నాయి వెంటనే కావలసిన లారీలు ఏర్పాటుచేసి రవాణా చేయాలని సూచించారు .కొడుగల్ గ్రామంలో పి. ఏ. సి.ఎస్.ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతు విక్రయించిన ధాన్యం ను కొనుగోలు పత్రం జారీ చేసిన తర్వాత రైతులను వేచి ఉంచకుండా కేంద్రం నిర్వాహకులు బాధ్యత తీసుకుని ధాన్యం బస్తాలు తరలించాలని స్పష్టం





చేశారు. రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రంలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు, రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్ లను ఉపయోగించి ధాన్యం శుభ్రపరచాలని రైతులకు,నిర్వాహకులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు ఉన్నారు పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్ జడ్చర్ల మండలం లో గంగాపురం గ్రామం పి.హెచ్.సి.ని బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు పి.హెచ్.సి ఆవరణలో చెత్తాచెదారం పడి ఉండి పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు . పి.హెచ్. సి ఆవరణ, గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి నెల పి.హెచ్.సి లో నిర్వహించే ప్రసవాల గురించి తెలుసు కున్నారు. ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలించారు .బుధవారం 80 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు వైద్య అధికారి వివరించారు.ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగారు. .మందుల కొరత లేదని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

## కబ్జాకి గురైన దళితుల భూమిని పరిశీలించిన జాతీయ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య

**(ప్రజా జ్యోతి ) వంగూర్ మే 21**
వంగూరు మండలం తిప్పరెడ్డిపల్లి గ్రామం లో యాభై ఏళ్లుగా అసైన్డ్



భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులు దొడ్డి రాములు, గోకమల్లా యాదయ్య భూమిని కబ్జా చేసి కడీలు పాతి బెదిరింపులకు గురిచేస్తూన కోట్ల వేణుగోపాల్ రావు పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశిస్తూ కబ్జాకు పాల్పడిన కోట్ల వేణుగోపాల్ రావును హెచ్చరిస్తూ మాపై అనైతిక కార్యక్రమాలకు తప్పుడు సర్వేలు చేసి కబ్జాకు పాల్పడటం సరికాదు అని ఈ దళితుల పక్షాన నిలబడి న్యాయం చేసే వరకు పోరాడతమని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు నాగరాజు ఉస్మానియా యూనివర్సిటీ లా విద్యార్థులు ఎనుపోతుల అరుణ్ కుమార్ లక్ష్మణ్ సంతోష్ , రేనయ్య బాధితులు పాల్గొన్నారు.
వంగూరు మండలం తిప్పరెడ్డిపల్లి గ్రామం లో యాభై ఏళు గా అసైన్డ్ భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులు దొడ్డి రాములు, గోకమల్లా యాదయ్య భూమిని కబ్జా చేసి కడ్డీలు పాతి బెదిరింపులకు గురిచేస్తూన కోట్ల వేణుగోపాల్ రావు గారి పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశిస్తూ కబ్జాకు పాల్పడిన కోట్ల వేణుగోపాల్ రావు గారిని హెచ్చరిస్తూ మాపై అనైతిక కార్యక్రమాలకు తప్పుడు సర్వేలు చేసి కబ్జాకు పాల్పడటం సరికాదు అని ఈ దళితుల పక్షాన నిలబడి న్యాయం చేసే వరకు పోరాడతమని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు శ్రీ జి చెన్నయ్య గారు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు గారు రాష్ట్ర నాయకులు నాగరాజు గారు ఉస్మానియా యూనివర్సిటీ లా విద్యార్థులు ఎనుపోతుల అరుణ్ కుమార్ లక్మల్లా సంతోష్ , రేనయ్య గారు బాధితులు పాల్గొన్నారు

# రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న 4 నలుగురు పోలీసు అధికారులు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 21:**
రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల వివిధ రకాల పనితీరును పరిశీలించినహౌరాష్ట్ర డిజిపిహౌ జితేందర్ ఐపీఎస్ బుధవారం నాడు హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు ఉత్తమ ప్రతిభ కలిగిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నలుగురు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. 60 రోజులలో ఫోక్సో కేసుల నందు ఎక్కువ ఛార్జ్ షీట్లు ఫైల్ చేసినందుకు మహబూబ్ నగర్ రూరల్ సీఐ బానోతు గాంధీ నాయక్హౌరాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చినది. జిల్లా అధికారి ఉత్తర్వుల మేరకు అవుట్ స్టార్టింగ్ కేసుల డిటెక్షన్ చేసిన విషయంలో జడ్చర్ల రూరల్ సీఐ టి.నాగార్జున





గౌడ్ కు రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం. యు ఐ కేసుల పరిష్కారం నందు ఎక్కువ మొత్తంలో పరిష్కరించినందుకు మహబూబ్ నగర్ రూరల్ ఎస్సై విజయ్ కుమార్ కి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం ఇవ్వడం జరిగింది. సి.ఈ.ఐ.ఆర్ క్యూ.ఆర్ కోడ్ వినియోగంలో రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన నవాబ్ పేట ఎస్సై విక్రమ్ కి రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానం ఇవ్వడం జరిగింది అనంతరం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి. మాట్లాడుతూ. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖకు ఇది గర్వకారణమైన ఘట్టం. జిల్లాకు చెందిన నలుగురు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట. సమర్ధతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ప్రతి కేసును సమగ్రంగా పరిశీలిస్తూ, బాధితులకు న్యాయం అందించడంలో ముందుండి పని చేయడం వల్లే ఈ గౌరవం లభించింది అని ఆమె తెలిపారు. పోలీస్ సింగ్ అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాదు, ప్రతి పౌరుని నమ్మకాన్ని సంపాదించడం కూడా. ఇది కేవలం అధికారుల వ్యక్తిగత విజయంగా కాకుండా, మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకానికి దృఢతను చేకూర్చే ఘట్టంగా చూస్తున్నాం. ఇది జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఒక ఉత్తేజకర ఉదాహరణ. ప్రతి పోలీసు అధికారి ఈ విజయం నుండి ప్రేరణ పొందాలి. తమ విధులను మరింత క్రమశిక్షణతో సమర్ధవంతంగా నిర్వహించాలి. మనం అందరం కలసి పనిచేస్తే, జిల్లా పోలీసుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచే స్థితికి చేరుకోవచ్చుఅన్నారు ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోహౌప్రశంస పత్రాలు పొందిన పోలీసు అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా,వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):
వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు.బుధవారం గద్వాల మండలం లత్తిపురం గ్రామములో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా నాణ్యత పరీక్ష,సదుపాయాలు,తూగిన తరువాత రసీదు అందజేత వంటి అంశాలపై



అధికారులను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద వర్షంలో ధాన్యం తడవకుండా అవసరమైన తాడిపత్రి,గొనే సంచులు తదితర సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా,పూర్తిగా పారదర్శకంగా,నిర్దిష్టమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేపట్టి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు ధాన్యం తూగిన వెంటనే బిల్ జారీ చేసి సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలని తెలిపారు.అనంతరం ముల్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయ నిర్వహణ,సిబ్బంది హాజరు నమోదు, గ్రామస్థులకు అందజేస్తున్న సేవల విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పౌర సేవల సరళీకరణ,కార్యాలయ ప్రామాణికత పెంపు,ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా విధుల నిర్వహణపై కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రజలకు అందించే సేవలలో మెరుగుదల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



# మహిళలు, బాలల సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి



**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి) :** మహిళలు, బాలల సంరక్షణ కు సమన్వయం తో పని చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఉదయం వివిధ శాఖల సమన్వయ సమావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ స్వాతి మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సమస్యను గుర్తించి, వాటి పరిష్కారానికి పనిచేయాలని కోరారు. బాల్య వివాహాలు, భృణ హత్యలు, గృహ హింస, వరకట్న సమస్యలు, వివక్ష,ప్రేమ పేరుతో మోసాలు మొదలైన సమస్యలు ఎక్కువ అయిపోతున్నాయి అని, వాటి నివారణ కు అందరం కలసి పనిచేసి నప్పుడే మహిళల, బాలల సంక్షేమం సాధ్యమని అన్నారు. హనుమకొండ బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. బాలల హక్కులు కాపాడడం మన అందరి భాద్యత అని.. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకొని అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. బాలబాలికల పరిరక్షణ కు పనిచేసే వ్యవస్థలను, పథకాలను వివరించారు. సఖి సెంటర్ అడ్మిన్ హైమావతి గారు మాట్లాడుతూ సమస్యలలో ఉన్న మహిళకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని, అవసరమైన సేవలను అందిస్తుందని అన్నారు. సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ మహిళ లకు, బాలికలకు హింసా రహిత సమాజాన్ని ఏర్పాటుకోసం మండలస్థాయిలో, గ్రామ స్థాయిలో వివిధ కార్యక్రమా లను నిర్వహిస్తున్నాదని అన్నారు. గ్రామాలలో మహిళా సమస్యల పరిష్కారానికి, నివారణకు కమిటీలను ఏర్పాటుచేసి వాటిని బలోపేతం చేయడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు సమన్వయంతో మహిళల, బాలికల సంరక్షణ కు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పీహెచ్సి హెల్త్ సూపర్ వైయిజెర్ సంపత్, సఖీ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, భారతి, సర్వో దయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ టీచర్‌లు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో పశువులకు పోషక ఆహారాన్ని అందించాలి

## అజోల్లా సాగును పరిశీలించిన కలెక్టర్





**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి) :** తక్కువ ఖర్చుతో పశువులకు పోషక విలువలు అందించే ప్రత్యామ్నాయ దాణాగా అజొల్లా సాగును చేపట్టి పాల ఉత్పత్తి పెంచేందుకు గాను కృత్రిమ తొట్టి ఫామ్‌లో అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా పాల ఉత్పాదక శక్తిని పెంపొందించి అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో రత్నాకర్ రెడ్డి అనే రైతు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో చేపట్టిన అజొల్లా ఫామ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికంగా పోషకాలు, మాంసకృత్తులు కలిగిన అజొల్లా మొక్కలు పెంచడం ద్వారా రైతులు ఇతర పోషక ఆహారాన్ని పశువులకు అందించాల్సిన అవసరం లేకుండా అజొల్లానీ పశువుల దాణాతో కలిపి అందించడం ద్వారా పాల ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం వృద్ధి కనిపిస్తుందని, అజొల్లా మొక్కలలో మాంసకృత్తులు అధికంగా ఉండడం చేత పశువుల శరీరానికి అవసరమయిన అమినో ఆమ్లాలు విటమిన్ ఏ, విటమిన్ బి, కాల్షియం, పొటాషియం తగుపాళ్లల్లో ఉండడం చేత తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సమకూర్చుకోవడం జరుగుతుందని, అదేవిధంగా పశువుల ఆరోగ్యం పెంచి పశువుల జీవిత కాలాన్ని పొడిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. అజోల్లా మొక్కలు 10 నుండి 15 కిలోల భూసారంగల మట్టిని జల్లెడ పట్టి రెండు కిలోల పేడ 30 గ్రాముల సూపర్ పాస్పేట్ గుజ్జుగా తయారుచేసి గోతులలో వేసి మొక్కలు పెంచడం ద్వారా 10 నుండి 15 రోజులు తర్వాత 500 గ్రాముల చొప్పున అజొల్లా మొక్కలు ఉత్పత్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. తగినంత సూర్యకాంతి లభించే చెట్ల నీడలో అజొల్లా మొక్కలు ఉత్పత్తిని చేపట్టాలని ఆమె తెలిపారు. పశువులకు అధిక పోషకాలు ఇచ్చే అజొల్లా మొక్కల పెంపకాన్ని రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు అనంతరం రైతు పశువులకు ఏర్పాటుచేసిన షెడ్యూలు పరిశీలించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇంచార్జి అదనపు కలెక్టర్ మేన శ్రీను, ఏపిఓ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట మే 21 ప్రజా జ్యోతి :** దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి, కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. అతిచిన్న వయసులోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించి, దేశ భవిష్యత్తుకు నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. యువతలో శక్తివంతమైన మార్పును కోరుకున్నారని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శానం కుమారస్వామి, మారపెల్లి కట్టయ్య, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, రంగుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**శాయంపేట మే 21 ప్రజా జ్యోతి:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజ్వాల్ సీనియర్ కార్యకర్త ఎస్కే గౌస్ పిలుపునిచ్చారు. బుధవారం శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మెడికవర్ శరత్ ఐ విజన్ సంయుక్తంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ రైతులు శారీరకంగా మానసికంగా అనేక పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోగ్యాన్ని పరిరక్షించడం కొరకై ప్రజ్వల్ రైతు ఉత్పద్దాల సంఘం ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో ఏర్పాటుచేసి రైతులు ఆరోగ్య పరిరక్షణ కొరకై పాటుపడుతుందని అన్నారు. కావున ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడికవర్ శరత్ ఐ విజన్ సహకారంతో గ్రామంలో 135 మందికి పరీక్షించగా ఇందులో 35 మందికి కంటి పరీక్షలు ఉచితంగా చేయునట్లు తెలిపారు.అదేవిధంగా ఈసీజీ టుడికో 45 మంది పరీక్షించుకోవడం జరిగిందని అన్నారు .ఇంతటి సహాయ సహకారాలు అందించిన మెడికవర్ హాస్పిటల్ శరత్ ఐ విజన్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నవయుగ పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి గ్రామ కార్యదర్శి కిరణ్ మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ ఎండి సర్జన్ ,డాక్టర్ షఫీ, జనరల్ సర్జన్ డాక్టర్ జిన్నత్ రెడ్డి ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుమంత్ ,పియు మేనేజర్ గుడిమల మానస చౌదరి, గ్రామ క్షేత్ర కార్యకర్తలు రవిచంద్ర, పోతు సునీల్, వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో కదిలిన బ్యాంక్ అధికారులు

### - దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటుపై పరిశీలన



**దామెర, మే 21 (ప్రజాజ్యోతి) :** కలెక్టర్ ఆదేశాలతో బ్యాంక్ అధికారులు దామెర మండలం కేంద్రంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు పై పరిశీలనకు వచ్చారు. దామెర మండల కేంద్రంలో బ్యాంక్ శాఖ లేకపోవడంపై బీజేపీ నాయకులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని డా. పెసరు విజయచందర్ రెడ్డి, గురిజాల శ్రీరాం రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్ కలిసి అందజేశారు. ఈ అంశాన్ని కలెక్టర్ ప్రాధాన్యతతో పరిగణించి, 20-05-2025 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, దామెర మండల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు బుధవారం బ్యాంక్ సిబ్బంది దామెర మండలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొత్తం మండలానికి సంబంధించిన నివేదిక సిద్ధం చేశారు. గ్రామాల విస్తీర్ణం, జనాభా, ప్రస్తుత బ్యాంకింగ్ పరిస్థితులు, ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలు మరియు బ్యాంకింగ్ సేవల లేమితో మండలం ఎదుర్కొంటున్న కష్టాలు తదితర అంశాలను సమగ్రంగా సేకరించారు. దామెర మండలంలో సుమారు 14 గ్రామాలు ఉన్నాయి. మొత్తం జనాభా సుమారు 30 వేల మంది. ఇక్కడ బ్యాంకింగ్ సేవల లేమితో ముఖ్యంగా కిసాన్, వ్యాపారులు, ఆఫీసర్స్ మరియు వృద్ధులు బాధపడుతున్నారు. ఈ నివేదిక ఆధారంగా, సంబంధిత బ్యాంకు త్వరలో దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు కోసం అనుమతులు మరియు కార్యాచరణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇది దామెర మండలంలో బ్యాంక్ శాఖ ఏర్పాటు దిశగా చేపడుతున్న చర్యల్లో ఒక ముఖ్యమైన దశగా అభివర్ణించవచ్చు. ఈ కార్యక్రమంలో గురిజాల శ్రీరామ్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, బత్తుల సుమంత్, బ్యాంక్ అధికారులు సీనియర్ మేనేజర్ వెంకటాచారి, జనరల్ బ్యాంకింగ్ మేనేజర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

### - మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



**మరిపెడ,మే21(ప్రజాజ్యోతి) :** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి





## యూనిఫామ్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి) :** మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని ఆమె అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఓ మేనశ్రీను మాట్లాడుతూ.. మెగా టెక్స్ టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకుగాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడకుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ నేదునూరి చేరాలు, ఎంపీటీసీ గిన్నారపు సుగుణ సదానందం, మాజీ సర్పంచ్ స్వప్న తిరుపతి గౌడ్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన రాజయ్య, జిల్లా నాయకులు జంపాల యుగంధర్, గిన్నారపు రాజు, దుర్గయ్య, గిన్నారపు బాబు తదితర నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి, మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు.

# బైరాన్ పల్లిలో హమాలి (సిఐటియు)యూనియన్ ఎన్నికలు



**హసన్ పర్తి, మే-21 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు గ్రామ కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. హమాలీలు పనిచేసే ఎగుమతి, దిగుమతుల సందర్భంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా వీరి సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని అన్నారు. ఇందిరమ్మ పథకం కింద వీరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. 50 సం. వయస్సు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని అశోక్ పిలుపునిచ్చారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా జక్కుల స్వామి ఉపాధ్యక్షులుగా కాగితాల నరసింహ స్వామి, జక్కుల ఓదెలులను ఎన్నుకోవడం జరిగింది.

# సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన పోలేపల్లి నాగలక్ష్మి



**హసన్ పర్తి, మే-21(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్‌లో గత నెల ఏప్రిల్ 30 నుండి మే3 వరకు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్‌లోని దేవన్నపేట కు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు మరియు వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని మరియు కోచ్ ని అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి పాడి ఆవు మృతి



**భీమదేవరపల్లి మే 21 ప్రజా జ్యోతి :** పిడుగు పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వంగర పశు వైద్యాధికారిని కథనం ప్రకారం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుడిమే శ్రీనివాస్ కొమురయ్య కు చెందిన పాడి ఆవు పిడుగు పడి మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఆవు పిడుగు పడి మృతిచెందడంతో బాధితులు రోదిస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





**ఆత్మకూరు, మే 21 (ప్రజాజ్యోతి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శం



**భీమదేవరపల్లి మే 21 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు భావితరానికి ఆదర్శమని,దేశానికి నూతన దిశను చూపిన మహ నీయు డన్నారు. సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసి గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో దూరదృష్టితో అమలు చేసిన పథకాలు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.ప్రజాస్వామ్యాన్ని గౌరవించి గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరివారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కెతిరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య, మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ , చంద్రశేఖర్ గుప్తా,గజ్జల రమేష్, సురేష్, నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, అన్నపూర్ణ, మంజుల తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

### - స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ
### - నిర్వహించిన హనుమాన్ మాల ధారణ స్వాములు..



**ఎల్కతుర్తి మే 21 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ మాల ధారణ స్వాములంతా స్వామివారి చిత్రపటంతో డీజె చంపుల్లతో వాడ వాడ తిరగగా భక్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ. గత సంవత్సరం కూడా ఇలాగే హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలో శోభయాత్ర నిర్వహించామని తెలిపారు.

## గురుకుల విద్యార్థులకు శిక్షణ

**నడిగూడెం ,మే 21, ప్రజా జ్యోతి:**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో చదువుకొని ఉపాధి అవకాశాలు లేని విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు ఇమాంపేట గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ తెలిపారు. 19 నుంచి 25 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు అని అన్నారు. ఇన్ఫోసిస్ సౌజన్యంతో విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. ఈ శిక్షణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పేర్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## కామ్రేడ్ జలగం జనార్ధన్ వర్గంతి

### జన్ను సార్ సేవలు మరలలేనివి ప్రగతిశీల యువజన సంఘం

**భూదాన్ పోచంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):**
పట్టణ కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ జలగం జనార్ధన్ వర్గంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడిగా ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా జన్ను సార్ సేవలు మరల లేనివని, జిల్లాలో ఏ ప్రాంతంలోని కామ్రేడ్కు సమస్య వచ్చినా దాని పరిష్కారం కోసం జెన్ను సారు కృషి చేసేవారని, సూర్యాపేట, నల్గొండ, భువనగిరి




ప్రాంతాల్లో పార్టీని పటిష్టం చేయడం కోసం ఎంతగానో కష్టపడ్డారని కొనియాడారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం జీవించారని, ఎన్నో శత్రు దాడులను, పోలీసు నిర్బంధాలను అధిగమించి ప్రజలే జీవితంగా బ్రతికారని, కార్యకర్తలకు విప్లవ పాఠాలు చెప్పే గురువుగా జలగం జనార్ధన్ నుండి జన్ను సారుగా మారారని, తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా క్రియాశీలకంగా పని చేశారని, సూర్యాపేటలో జేఏసీకి పెద్దదిక్కుగా ఉండి నడిపించారని, జన్నుసారు 2021 మే 21న కరోనా కాటుకు బలయ్యారని, జన్ను సారు భౌతికంగా దూరమైన ఆయన చూపించిన మార్గం ఆయన నేర్పిన క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, జన్ను సారు ఆశించిన సమ సమాజం కోసం పోరాడుతామని ఆ దిశగా ఎన్ని అడ్డంకులు వచ్చినా అధికమిస్తూ ముందుకు పోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగళ్ళ నరసింహ గోరుగంటి ముత్యాలు సుధాకర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

### రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):**
భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి



ఒక్కరు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పార.సీతయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, సిహెచ్ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు గంధం. యాదగిరి, మదర్, పాలూరి సత్యనారాయణ, ఈదుల కృష్ణయ్య,కాంపాటి శ్రీను,బాగ్దాద్, భాజాన్, పంది తిరపయ్య, బసవయ్య, సైదా నాయక్, అలీ భాయ్,ముస్తఫా, సంజీవ్, వీరబాబు, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**హాలియా,మే21(ప్రజా జ్యోతి) :**
ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.హాలియా పట్టణ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు సెల్ ఫోన్లు టెక్నాలజీ ఐటీ రంగాలలో భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడని



కొనియాడారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరూ పాడుపడాలన్నారు.నేటి యువత రాజీవ్ గాంధీ మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో కుందూరు రాజేందర్ రెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్, మజార్ మొహినుద్దీన్,జూపల్లి శ్రీనివాస్,సపావత్ పాండు నాయక్, చేరుపల్లి ముత్యాలు, నేర్మటి వెంకటరెడ్డి,గడ్డం రమణయ్య, భానుచందర్ రెడ్డి,తక్కెళ్ళపల్లి సైదులు, పాంపాటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు మాదిగ,సుంకరి హనుమంతరావు,కరెడ్ల నరసింహ, రంజిత్,కొంగరి రమణయ్య, మల్లారెడ్డి,సురభి శేఖర్,నరేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే బాలునాయక్

### పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు

**చింతపల్లి మే 21 (ప్రజాజ్యోతి):**
దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.





బుధవారం చింతపల్లి మండలంలోని పర్యటించి తీదేడు, నెల్వాలపల్లి, ఉప్పరపల్లి,తీర్మలాపురం గ్రామాల్లో దాదాపు 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లతో పాటు గ్రామాలకు వెల్లె లింక్ రోడ్లు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో ఏ ఒక్క నిరుపేదలు కూడా అధైర్య పడొద్దని ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లన పేద ప్రజలకు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని ప్రతి నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.దీంతోపాటు పది సంవత్సరాలు కాలయాపన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ కట్టి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని దుయ్యాబట్టారు.నాటి ప్రభుత్వం హయాంలో నెల్వాలపల్లి గ్రామంలో అర్ధంతరంగా ఆపేసిన 25 డబుల్ బెడ్రూమ్ ను పూర్తిగా నిర్మాణం చేసి పేద ప్రజలకు అందిస్తామన్నారు.అదే విదంగా నెల్వాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లల్లో భాగంగా అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు గార్లపాటి సులోచన యాదయ్య ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లు విషయంలో లబ్ధిదారులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, గుండ్లపల్లి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పెట్టిన నాయకులు వెంకటయ్య, యువజన నాయకులు రాకేష్, ఉజ్జిని రవీందర్ రావు, మనోజ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు: గార్లపాటి సులోచన యాదయ్య**

నాకు ఇల్లులేక గత 20 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడ్డాము.గత ప్రభుత్వం ఇల్లు ఇస్తామనీ 10 సంవత్సరాలు ఎదురు చూసిన నిరాశే మిగిలింది.చివరికి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో నాకు ఇందిరమ్మ ఇల్లు రావడంతో సంతోషంగా ఉంది.మా కుటుంబం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయాక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ గార్లకి రుణపడి ఉంటాము.

## పెద్దవూర మండలంలో వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా




ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి) ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని





పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందమే... జిల్లా కలెక్టర్ లక్ష్యం


### ధాన్యం కొనుగోళ్ళను ప్రణాళిక బద్ధంగా చేపట్టడంతో రైతులకు మేలు

- **నిత్యం పర్యటనలతో జిల్లా కలెక్టర్ పడిన శ్రమకు పలితం**
- **ఇప్పటికే 60 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి**
- **జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు**
- **రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ**
- **కలెక్టర్ ముందు చూపుతో రైతులకు తప్పిన తిప్పలు**
- **కలెక్టర్ కు రైతులు కృతజ్ఞతలతో హర్షం**

**భువనగిరి, మే 21 (ప్రజాజ్యోతి):**
ఆరుగాలం కష్టించి పండించిన పంటకు పకడ్బందీ ప్రణాళికలుతో ధాన్యం కొనుగోళ్లపై పట్టు సాధించి జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను



ప్రణాళిక బద్ధంగా చేపట్టడంతో పట్టు సాధించిందనే చెప్పవచ్చు. అందుకు ముఖ్య భూమిక పోషించింది యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముందు చూపు అనడంలో అతిశయోక్తి కాదేమో. ధాన్యం కొనుగోళ్లు అంటేనే కత్తి మీద సాము లాంటిది. అలాంటి ధాన్యం రాకను బట్టి ముందుగా అంచనా వేయడం, ముందస్తు ప్రణాళికలు చేపట్టటం ఒక ఎత్తు అయితే, ప్రణాళిక పరంగా ముందుకు సాగుతున్న అప్పుడప్పుడు వరునడు కరుణించకపోతే అన్నదాత అతలాకుతలమైపోతాడని వేరే చెప్పక్కర్లేదు. అన్నదాత శ్రమ వృథా కాకముందే ఆరుగాలం కష్టం కళ్ళముందే కన్నీరు పెట్టించక ముందే అధికార యంత్రాంగాన్ని ప్రణాళిక బద్ధంగా నడిపించడంలో జిల్లా కలెక్టర్ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. కంటి మీద కునుకు లేకుండా నిత్యం పర్యటనలు చేస్తూ రోజువారి నివేదికలు తెప్పించుకుంటూ లోటుపాట్లను సవరించుకుంటూ అధికారులను క్షేత్రస్థాయిలో పరుగు పెట్టిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించి విజయవంతం చేస్తుండడంతో రైతాంగ కుటుంబాలలో ఆనందం అంతా ఇంతా కాదు. అన్నదాతలు పండించే పంట కు మద్దతు ధర ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు భుజస్కంధాన వేసుకోవడంలో యాదగిరి జిల్లా ముందంజలో నిలిచింది. రైతన్నకు అండగా నేనున్నానంటూ రేయంబవళ్ళు కంటికి రెప్పలా కాపాడుతూ తేమ శాతం రాగానే కొనుగోలు చేస్తూ అదే రోజు రవాణా చేపడుతూ రైతు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యే వరకు నిర్విరామ కృషి చేసిన ఘనత యాదాద్రి భువనగిరికె దక్కింది. ఒకవైపు జిల్లా పాలకులు ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి సమర్థవంతంగా నడిపించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించారు. నిత్యం నిర్వహణ కేంద్రం కొనుగోళ్లు పనితీరు తెలుసుకోవడంతో ఆయా కేంద్రాలను సందర్శిస్తూ అధికారులకు సిబ్బందికి సూచనలు సలహాలు అందిస్తూ ముందుకు



నడిపించారు. లారీల కొరత ఉండడంతో టాస్క్ ఫోర్స్ సహకారంతో హైవే పై వెళ్లే ఇతర ఖాళీ వాహనాలను సైతం మళ్లించి ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకున్నారంటే రైతన్న పై చూపిన శ్రద్ధ అంతా ఇంతా కాదు. ప్రస్తుతం జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయగా మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోళ్లు వేగవంతం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ చేశారు. ఇంకను 40 నుండి 50 కోట్లు మాత్రమే జమచేయాల్సి ఉంది. అన్నమాటకు కట్టుబడే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా సొమ్ము రైతు ఖాతాలో జమ చేసేలా కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ తోపాటు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులందరూ ధాన్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధైర్యం చెప్పారు. రైతన్నలకు ధాన్యం నాణ్యత పై ప్యాడిక్లీనర్లు అవసరం ఉన్నదని కలెక్టర్ దృష్టికి రావడంతో అత్యవసర యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి కేంద్రాలకు అందించడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. ఐకెపి , పిఎసిఎస్, ఎఫ్.పి.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజు సందర్శించి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించాలని హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని, అవసరమైనచోట 30 మంది ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లలను వేగవంతం చేస్తున్నారు.అకాల వర్షాలు పడుతున్నాయని రైతులు అధైర్యపడవద్దని, ధైర్యం కోల్పోరాదని, ధాన్యం తడిసిపోకుండా పట్టాలు కాని, టార్పాలిన్లు కాని ఏర్పాటు చేసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాలకు తడిసినా, ఆరబెట్టుకోవాలని, ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని, చివరి ధాన్యం గింజ వరకు కొనుగోళ్లు నిర్వహిస్తామని, అధికార యంత్రాంగం మీ వెంటే ఉండి నిర్విరామంగా కృషి చేస్తుందని రైతులకు కలెక్టర్ చెప్పడంతో రైతుల్లో ధైర్యం వచ్చింది. దాంతో రైతన్నలు ధాన్యం నాణ్యతపై దృష్టి పెట్టి కొనుగోళ్లకు సహకరించడంతో ధాన్యం ప్రశాంతంగా సజావుగా కొనసాగుతున్నాయి. అందుకు రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ముగిసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం

**కోదాడ టౌన్ ,మే 21 ( ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణ పరిధిలోని కోమర బండలో ఈనెల7 నుంచి నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. విద్యార్థులు ఈ శిబిరంలో ఇంగ్లీష్, గ్రామర్, డాన్స్, మ్యూజిక్, ఇండోర్ గేమ్స్ వంటి ఆయా అంశాలపై అవగాహన పెం



చుకున్నారు. నేడు ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అదేవిధంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి పి.టి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్థవంత బోధనకై శిక్షణ

### మండల విద్యాధికారి సలీం షరీఫ్

**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):**
విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేందుకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు శిక్షణలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత



భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనను మరింత సులువుగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాల ని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం తో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ లో శిక్షణ ఉంటుందని తెలిపారు. వివిధ సామాజిక నేపథ్యమున్న విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి తననుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు రామా నాయక్, వేణు బాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, స్రవంతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తొర్ర విష్ణు

**ఆత్మకూర్ ఎం మే 21(ప్రజా జ్యోతి)**
బుధవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ



కోసం కష్టపడిన కార్యకర్తలకే పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పీసీసీ డీసీసీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.అధికారంలోకి రాగానే వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని అన్నారు.2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం చేసిన వారికి 2020 తరువాత పార్టీలో చేరిన వారికి బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి అక్కడ పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీని అప్పటి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రస్తుత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కూడా విమర్శించిన నుంచి నేతలు కూడా ఈరోజు అధికారంలోకి రాగానే కారు దిగి చెయ్యి పట్టుకున్న నేతలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి జెండా మోసి జైకొట్టిన కార్యకర్తలకు పెద్ద పీట వేయాలని కోరారు . డబ్బులు ఉన్న నాయకుడు వద్దు పార్టీ కోసం ప్రాణం ఇచ్చే నాయకునికి పగ్గాలు అప్పగించాలని అధిష్టానాన్ని కోరారు..

## స్కూల్ బస్సుల ప్రమాదాలు జరగకుండా చూడాలి.

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 21

ప్రమాదాలు జరగకుండా బస్సు డ్రైవర్లు, యజమానులు చూడవలసిన



అవసరం ఉందని కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం విద్యా సంస్థలకు చెందిన బస్సు యజమానులు, డ్రైవర్లతో జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. మూడు సంవత్సరాలుగా ప్రమాదాలు తగ్గాయని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని బస్సులు నడిపించాలని సూచించారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి

### విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 21.

బుధవారం బాన్సువాడ లో రాజీవ్ గాంధీ వర్ధ%శీ%తి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహణకి పూలమాల వేసి నివాళు



లు అర్పించిన కాసుల బాల్ రాజ్ ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ , సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి , రవీందర్ సెట్ , మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్ , గోపాల్ రెడ్డి ,మన్నన్ , కొట్టం గంగాధర్ ,నార్ల సూరి , బిట్ల సూరి , వాహబ్ ,రాజేష్ నగేష్ గౌస్, ఇల్యాస్ , సతీష్ గౌడ్ , హన్మాండ్లు ,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 21:

కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34వ



వర్ధంతిని నిజాంసాగర్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిలవాలనిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌడుగుల శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరజుద్దీన్ కౌన్సిలర్లు ఇమ్రాన్ లడ్డు కాంగ్రెస్ నాయకులు ప డియార్ కిరణ్ హతిక్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చెపట్టాలి

### -ఎంపీడీఓ ప్రభాకర్ చారీ

నాగిరెడ్డిపేట్, మే 21(ప్రజాజ్యోతి)బీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులు ప్రభుత్వ



మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి కోరారు. బుధవారం మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సందీప్,పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్,జీవ రత్నం,బాలాగౌడ్ తదితరులు ఉన్నారు.

## బాన్సువాడలో పెద్ద ఎత్తున తిరంగార్యాలీ

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 21.




బుధవారం బాన్సువాడలో తిరగా ర్యాలీపెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ఆపరేషన్ సింధూర్ సక్సెస్ విషయం తెలిసిందే భారతదేశానికి మన ఆర్మీ చేస్తున్న సేవల మీద మరి ఎవరైతే మన దేశానికి అండగా నిలబడి ఉగ్రవాదంతో యుద్ధం చేస్తూ ప్రాణాలు అర్పించింద్రు ఆర్మీ వీరులకు నివాళులర్పించుట మరి సింధూర్ ఆపరేషన్ సక్సెస్ భారతదేశం ఐక్యత గా ఉన్న విషయం మీద ఈరోజు పెద్ద ఎత్తున తిరగా ర్యాలీ బాన్సువాడ ఆడియో మున్సిపల్ ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది అందులో మాజీ పార్లమెంట్ సభ్యులు బీ బి పటేల్ నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ అదేవిధంగా మన నాయకులు మమ్మద్ ఎజాజ్ వహాబ్ ,గురు వినయ్, కుమార్ ,కనుకుట్ల రాజు శ్రీకాంత్ ,కోటగల్లి లింగం ముదిరాజు , టీచర్స్ కాలనీ గౌస్ , శ్రీ బాబా అలీముద్దీన్, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొలతల ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చెపట్టాలి

బిబిపేట్, మండల్ ప్రజా జ్యోతి మే 21

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉ ఒడవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్ర కుమార్ ఎమ్మార్వో సత్యనారాయణ సెక్రటరీ రమేష్ కారోబార్ సిద్ధ రాములు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, సీనియర్ నాయకులు భూమ గౌడ్ తోట రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## దూపల్లిలో వ్యాధి నిరోధక టీకాలు..

రెంజల్, మే 21(ప్రజాజ్యోతి):

రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో గల ఆరోగ్య ఉపకేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి కరిపే రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర అధికారి రవీందర్ మాట్లాడుతూ 21 తేదీ నుండి 28వ తేదీ వరకు నవజాతి శిశువుల నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు రెంజల్ మండలంలోని పలు గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రం, రెంజల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని కోరారు. గ్రామాలలో సర్వే ద్వారా చిన్నారులను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించుకునే



విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు నవజాతి శిశువుల నుండి ఐదు సంవత్సరాల చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్స్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్స్ , తదితరులు పాల్గొన్నారు.ఖ

## 11వ రాష్ట్ర జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ పోటీలలో బంగారు పతకం సాధించిన జిల్లా జట్టు

ప్రజాజ్యోతి న్యూస్
నిజామాబాదు రూరల్ ఆర్ సి

ఈనెల 19 నుండి 21 వరకు టీజిఆర్ఎస్ గా నిలిచి ముఖ్య అతిథి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. రాష్ట్ర




తూప్రాన్ పాఠశాల క్రీడామైదానం మెదక్ జిల్లా లో జరిగిన 11వ రాష్ట్ర జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టు గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ లో మెదక్ జిల్లా జట్టుపై తలపడి 06-01 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ జాయింట్ సెక్రెటరీ కె శోభన్ బాబు, తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె నవీన్ కుమార్, ఉ పాధ్యక్షులు డి అభిషేక్ గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు నారాయణ గుప్తా చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకున్నట్లు జిల్లా ఉత్తమ పిక్చర్ చందు బోధన్ ప్రత్యేక బహుమతి అందుకున్నాడు. జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఈ నరేష్, వినయ్ మరియు తిరుపతి లు వ్యవహరించారు. రాష్ట్ర జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం

## కీసూపల్లి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

ప్రజాజ్యోతి న్యూస్
నిజామాబాదు రూరల్ ఆర్ సి

జక్రాన్ పల్లి మండలం కేశ్ పల్లి లో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం స్థాయి ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్స్ (బర్ధిపూర్) కి కప్ తో పాటు 12,000/- రూపాయల ప్రైజ్ మని అందజేసిన ఉమ్మాజీ నరేష్ అన్న గారు అలాగే రన్నర్స్ (కలిగోట్) కి కప్ తో పాటు 6000/- రూపాయల ప్రైజ్ మని అందజేసిన మునిపల్లి చిన్న సాయి రెడ్డి అన్న గారు నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ ముదిరాజ్ బహుమతులను అందజేశారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉత్కం శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు స్వామి , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కన్వీనర్ అనిల్ కుమార్ ఠాకూర్, ఆన్ ఎస్ యూఐ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ రెడ్డి, యువజన కాంగ్రెస్ జక్రాన్ పల్లి మండల ఉపాధ్యక్షుడు మున్నూరు ప్రణయ్ జక్రాన్ పల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట్ట తిరుపతి , టోర్నమెంట్ నిర్వాహకులు వంశీ, జయంత్, రాహుల్, శ్రీహరి, నిఖిల్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భారత మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 21:

కామారెడ్డి పట్టణ కేంద్రంలో షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ గారు 38వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించడం జరిగింది



దేశానికి ఎన్నో సేవలు అందించిన 18 ఏళ్ల ఓటు హక్కు కల్పించిన రాజీవ్ గాంధీ వారి సేవలు చిరస్మరణీయమని వారి బాటలో మేమున్నామంటూ కామారెడ్డి గవర్నమెంట్ ఆసుపత్రిలో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి యువజన అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుగుల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ యువజన ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ గోన శీను, మైనార్టీ సెల్ సిరజుద్దీన్, రాజిరెడ్డి,హన్మాండ్ల రవి, అతిక్, జావీద్, విక్రమ్, రఫీ, లడ్డు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

నాగిరెడ్డిపేట్, మే 21(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇంటికో బోనం చొప్పున పెద్దసంఖ్యలో పాల్గొని ప్రధాన వీధులగుండా డప్పు చప్పుళ్ళ,



బైండ్లోళ్ల విన్యసాల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 21

బీబీపేట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు



బీబీపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ సీనియర్ నాయకులు భూమా గౌడ్, సలీం, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లు గారి మహేష్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 21

బీబీపేట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు



బీబీపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ సీనియర్ నాయకులు భూమా గౌడ్, సలీం, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లు గారి మహేష్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

రామారెడ్డి మే 21(ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తిప్పారం గ్రామానికి



చెందిన సోలంకి లాండే రామ్ చంద్రావు కూతురు వివాహానికి బుధవారం హాజరై వధూవరులను ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోపాటు సదాశివ నగర్ మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యభాయి వజేపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రావు సదాశివ నగర్ మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామారావు బొంపల్లి టిఆర్ఎస్ నాయకుడు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలానికి అనుగుణంగా విద్యా నైపుణ్యాలు పెంచేలా ఉపాధ్యాయులకు శిక్షణ

## వర్గల్ ఎంఈవో సునీత గారు

కాలానికి అనుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను విద్యా నైపుణ్యలను పెంచేవిదంగా ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వస్తున్నామని కార్యక్రమ కోర్సు డైరెక్టర్ , వర్గల్ మండల విద్యాధికారి కె. సునీత గారు అన్నారు. రెండవ రోజు శిక్షణలో భాగంగా వర్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎల్.ఎఫ్.ఎల్ , సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంఆర్పీలు జె. రాజానరేందర్ రెడ్డి, టి. కనకయ్య, టి. జైపాల్ రెడ్డి, సుజాత హాజరయై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాద్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాద్యాయులు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యమ్. కనకరాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,యమ్. ఐ. యస్ డి. నవీన్ కుమార్, %జబూ% కరుణాకర్, సీఆర్పీలు



యాదగిరి, కుమార్, భూపాల్, కృష్ణవేణి, జనార్దన్ తదితరులున్నారు.

# నవ వధువుకు పుస్తెమెట్టెలు అందజేత మేకల కనకయ్య ముదిరాజ్

మర్కూక్ మే 21(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మేకల రజిత రమేష్ గారి కూతురు వైశాలి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల



మహేష్ యూత్ ప్రెసిడెంట్ చిన్న బోయిని మురళి కృష్ణ చెక్కల నర్సింలు ఉప్పరి యాదగిరి బోయిని గండయ్య ప్రభాకర్ రాజు స్వామి కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## కడప మహానాడు సభను విజయవంతం చేద్దాం

## పార్లమెంట్ కన్వీనర్ మల్లేష్ గౌడ్

కొల్చారం మే 22(ప్రజా జ్యోతి):

టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కన్వీనర్ నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎండబెట్ల మల్లేష్ గౌడ్ అన్నారు. మెదక్ పార్లమెంట్,నర్సాపూర్ అసెంబ్లీ పరిధిలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకుల సమావేశాన్ని టిడిపి జిల్లా సీనియర్ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండబెట్ల మల్లేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప లో 27, 28, 29 తేదీలలో మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అధ్యక్షతన నిర్వహిస్తున్న 44 వ టీడీపీ మహానాడు సభకు తెలంగాణ నుండి మెదక్ పార్లమెంట్ పరిధిలో ని నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి వెల్లనున్నట్టు మల్లేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. టిడిపి పార్టీ అంటే బడుగు బలైన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పార్టీ టీడీపీ అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ తిరిగి పుంజు కుంటుందని టీడీపీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఎండబెట్ల మల్లేష్ గౌడ్ దిమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. తెదేపాను బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన రానున్న స్థానిక ఎన్నికలలో తెదేపా జెండా ఎగరేస్తామని స్పష్టం చేశారు. మండల్ అధ్యక్షులు రామస్వామి గౌడ్,దుంపల మల్లేష్, దమ్ము యాదగిరి, శ్రీహరి రావు, తదితరులు ఉన్నారు.

# వర్షానికి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## - ప్రతాప్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

## - బిఆర్ఎస్ యువ నేత పరశురామ్

జగదేవపూర్: మే21(ప్రజాజ్యోతి)

ప్రతాప్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదని బిఆర్ఎస్ యువ నారపాక పరశురామ్ అన్నారు. బుధవారం జగదేవపూర్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నేత ప్రతాపరెడ్డి రైతుల పక్షాన మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ప్రతాప్ రెడ్డిపై విమర్శలు చేయడం హాస్యస్పందంగా ఉందన్నారు. అకాల వర్షాలతో రైతుల పండించిన దాన్యం నేలపాలవుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. వడగండ్లకు తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదిన్నర పరిపాలనపై ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైందని దీంతో కాంగ్రెస్ నేతలు ప్రజల వ్యతిరేకతను జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకుల పై ఆరోపణలు చేసుకున్నారని



మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు.

# రామకోటి రామరాజు కుమారుని జన్మదిన వేడుకలు

## అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించిన రామకోటి సంస్థ

## రామకృష్ణ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వచనం

గజ్వేల్ ప్రజాజ్యోతి మే 21

శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పెద్ద కుమారుదు రామకృష్ణ జన్మదినం సందర్బంగా బుధవారం నాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు రామకోటి రామరాజు గారు. ఈ సందర్బంగా తన కుమారుడు రామకృష్ణను శాలువా కప్పి భద్రాచల తలంబ్రాలతో ఆశీర్వదించి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వచనాలు



అందించారు.

# సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ.

## - క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మెదక్ (ప్రజాజ్యోతి )



దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు లక్ష్మీనారాయణ, దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, ఉమర్, శంకర్, నాగిరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, గాడి రమేష్, దేవుల, దాయర రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, సలీమ్, స్వరూప, సూపి, ముజాంబిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం.. తడిచిన ధాన్యం

జగదేవపూర్: మే 21(ప్రజాజ్యోతి)

అకాల వర్షంతో జగదేవపూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో రోడ్లపై ఆరబోసిన దాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. బుధవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది నిన్న మొన్న గత వారం రోజుల క్రితం వరి కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం కోసం రోడ్డుపై దానిని పోశారు. దీంతో ఒకేసారి వర్షం రావడంతో దాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిగుల్ మునిగడప ఇటిక్యాల పీర్లపల్లి ధర్మారం తదితర గ్రామాల్లో వర్షానికి ధాన్యం



తడిసింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గొప్ప సంఘసంస్కర్త బిఆర్ అంబేద్కర్

## విగ్రహా ఆవిష్కరణలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,




నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిలతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవ్వలపల్లి చౌరస్తా నుండి గజగట్లపల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త మంచి న్యాయవాదని హరీష్ రావు పేర్కొన్నారు..దేశ గమనాన్ని మార్చడంలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు.సమాజంలో నెలకొన్న అజ్ఞానం అంధకారం తీర్చుకుంటూ జ్ఞానపు వెలుగులను విరిజింబిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ రైతుబంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి తాజా మాజీ సర్పంచులు మీనా రవీందర్, సుంకరి కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, మంచాల లక్ష్మణ్, సిద్దిరాములు రెడ్డి, రమేష్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి ప్రసాద్ గౌడ్ సొసైటీ చైర్మన్ లు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, మెదక్ రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, జితేందర్ గౌడ్, మండల నాయకులు బండారు స్వామి బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, యేమ చంద్రం, వెంకటేశ, సుధాకర్ నాయక్ తోట రమేష్, దుర్గపతి, లాలు నాయక్, మురళి, ఇమ్మడి నరేష్, అత్తెలి నాగరాజు, పోతారాజు రాజు, శేఖర్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆవిష్కరణకు సిద్ధమైన 12 అడుగుల బసవేశ్వరుని కాంస్య విగ్రహం

## రూపొందించిన శిల్పి బసవరాజ్

జహీరాబాద్, మే 21( ప్రజా జ్యోతి న్యూస్ )

తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ శిల్పి డాక్టర్ హెూతి బసవరాజ్ న్యాల్కల్ నివాసి చేతిలో రూపుదిద్దుకున్న 12 అడుగుల మహాత్మా బసవేశ్వరుని కాంస్య విగ్రహం మే 23, 2025న జహీరాబాద్‌లోని హుగ్గెలి క్రాస్ రోడ్ ఆవిష్కరణకు సిద్ధమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వహస్తాలతో ఉదయం 11:30 గంటలకు ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు.విగ్రహ నిర్మాణ వివరాలు ఈ మహాత్మా విశ్వగురు బసవేశ్వరు ని విగ్రహాన్ని రెండు టన్నుల పంచలోహాన్ని ఉపయోగించి, 12 అడుగుల ఎత్తులో రూపొందించారు. 25 మంది పనివారితో ఆరు నెలల సమయం పట్టిందని శిల్పి డాక్టర్ హెూతి బసవరాజ్ తెలిపారు. తన సొంత తాలూకా అయిన జహీరాబాద్‌లో తాను రూపొందించిన ఈ విశ్వగురు బసవేశ్వర కాంస్య శిల్పాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు. కృతజ్ఞతలు స్వాగతం తెలిపారు.జహీరాబాద్ లింగాయత్ సమాజం సభ్యులందరికీ, విగ్రహ నిర్మాణానికి సహకరించిన రాజకీయ ప్రముఖులకు, నాయకులకు



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగదేవపూర్: మే 21(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన అరుట్ల అశోక్ రెడ్డి, అరుట్ల బాల్ రెడ్డిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. బుధవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి బాధితులు అశోక్ రెడ్డికి రూ. 49.500, బాల్ రెడ్డికి రూ. 51.500



రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు భరోసా కల్పిస్తుందన్నారు. బిఆర్ఎస్ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లారీల కోసం రోడ్డెక్కిన రైతులు

## ధాన్యం మొలకేత్తినా అధికారులు స్పందించడం లేదు

## సంగారెడ్డి- మెదక్ రహదారి పై నిరసన

కొల్చారం (ప్రజాజ్యోతి) :

పది రోజుల క్రితం తూకం వేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరలించకపోవడంతో అకాల వర్షాలకు మొలకలు వస్తుందని రంగంపేటలో బుధవారం రంగంపేట,



పైతర కోనాపూర్, తుక్కాపూర్ వైమందాపూర్ గ్రామాలకు చెందిన రైతులు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తీసుకెళ్లిన లారీలు వారం పది రోజులు గడుస్తున్న తిరిగి రావడం లేదని దీంతో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని అకాల వర్షాల కారణంగా తూకం వేసిన ధాన్యం బస్తాలలో వడ్లు మొలకలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై రంగంపేట సహకార సంఘం వద్ద ధర్నా నిర్వహించారు కొల్చారం తహసీల్దార్ శ్రీనివాసాచారి, ఎస్సై మహమ్మద్ గౌస్ రంగంపేట కు చేరుకొని లారీలు వచ్చేలా చూస్తామని తూకం వేసిన ధాన్యం వెంటనే మిలర్లలకు తరలిస్తామని రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు.



# స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

## సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి

జహీరాబాద్, మే 21( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి నిర్వహించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. న్యాయమూర్తి ఉపాధ్యాయులందరు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం పెంచాలని, దానికి తగినంత కృషి చేయాలని అన్నారు. అలాగే ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశా లలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తున్నాయని అన్నారు. బాల కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే పాఠశాలలలో హాజరు శాతం పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కన్నన్ కాల్వ గ్రామంలో విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



చౌడాపూర్ మండల్ ప్రజా జ్యోతి మే 21 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కన్నన్ కాల్వ గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి చెందిన సంఘటన కల్వన్ కల్వ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదం జరిగింది.గ్రామస్తుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి గేదె మేత కోసం వెళ్లి వస్తుండగా గ్రామ శివారులో విద్యుత్ తీగలు తెగి పడడంతో షాక్‌కు గురైంది.ఈ ఘటనలో రూ.95 వేల రూపాయల విలువైన గేదె మృతి చెందింది. కాగా,బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఘటన స్థలానికి వచ్చిన విద్యుత్ అధికారులను ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరడం జరిగింది.

# పాత కక్షతో ఓ గిరిజన వ్యక్తిపై దాడి

- ఫోన్ చేసి చంపుతానని బెదిరింపులు
- తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసిన శంకర్ నాయక్



తాండూర్ మే 21 ప్రజా జ్యోతి : కులం పేరుతో దూషిస్తూ ఓ గిరిజన వ్యక్తి పై ఆకారణంగా దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి ఉప్పలి మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా యాలాల మండలం దేవుల్ల తండా కు చెందిన శంకర్ నాయక్ అనే వ్యక్తి ఈ నెల 18న దేవనూరు గ్రామానికి చెందిన బొడ్డు పెంటప్ప కుమారుడి పెళ్లి వేడుకకు వెళ్లాడని గుర్తు చేశారు. పెళ్లివేడుక అనంతరం అందరితో కలిసి శంకర్ నాయక్ 51 సంవత్సరాల వ్యక్తి కూడ భోజనం చేస్తుండగా దేవనూరు గ్రామానికి చెందిన గట్టు అనిల్ అనే వ్యక్తి దగ్గర కు వచ్చి ఒరేయ్ లంబాడి లం.. కొడకా మా పదినకు భూమి విషయంలో పోలీస్ స్టేషన్ లో మద్దత్తు చేస్తావురా అని అందరి ముందు కులం పేరుతో దూషించి దాడి చేయడం జరిగిందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య చెప్పారు. ఈ సంఘటన జరిగిన వెంటనే శంకర్ నాయక్ యాలాల పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గట్టు అనిల్ శంకర్ నాయక్ సెల్ ఫోన్ కు ఫోన్ చేసి నోటికి వచ్చిన బూతులు తిడుతూ తనపై ఫిర్యాదు చేస్తే నన్ను ఏమి పీకలేవురా అంటూ భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా వెల్లడించారు. నేను జైలుకెళ్లిన మళ్లీ వచ్చిన తర్వాత నిన్ను వదిలి పెట్టను ఎలాగైనా చంపడం ఖాయమని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని చెప్పారు. అట్టి వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా దేవనూరు గ్రామంలోని మహిళలపై, గ్రామ నాయకులపై ఇష్టం వచ్చిన భూతులు తిడుతూ వీరంగం చేస్తున్నాడని వివరించారు. గ్రామంలో గట్టు అనిల్ ను చూస్తేనే అక్కడి మహిళలు,గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని కెవిపిఎస్ నాయకులు గుర్తు చేశారు. ఇటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోక పోతే మరింతగా రెచ్చిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధితులు శంకర్ నాయక్, కే ప్రవీణ్ కుమార్, లాలప్ప, శివప్ప, మంత్రి వెంకటయ్య,చింత కింది మొగులప్ప,హన్మ నాయక్, తదితరులు ఉన్నారు.

## రైతులెవరు అధైర్య పడొద్దు

- ప్రతి రైతు నుంచి వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది





తాండూర్ మే 21 ప్రజా జ్యోతి : రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దని ప్రతి రైతు నుంచి వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైతులకు సూచించారు. బుధవారం రోజు తాండూరు మండలం చెంగోల్, యాలాల మండలం లక్ష్మీ నారాయణ పూర్ వద్ద ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు నుండి వరి ధాన్యం ను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తామని గుర్తు చేశారు. అదేవిధంగా రైతులకు ధాన్యం తోకం అనంతరం సకరంలో డబ్బులు కూడా అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకు న్నామన్నారు. ఎండబెట్టిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో తాండూర్ తహశీల్దార్ తారసింగ్, డిసిఎంఎస్ అధికారులు రైతులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..

- షాద్నగర్, వికారాబాద్, రంగారెడ్డి పల్లి రోడ్లకు 320 కోట్లతో అభివృద్ధి పనులు
- త్వరలో విద్యా వ్యవస్థలు అభివృద్ధికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం
- పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలకు అండగా ఉంటా– ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పరిగి, మే 21 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన పరిగి నియోజకవర్గ స్థాయి సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిసిసి పరిశీలకులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి, స్పోక్స్ పర్సన్ నరేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణము బూత్ స్థాయి నుండి చేపట్టాలని తెలిపారు. కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను అలాగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు కార్యకర్తలు కంకణబద్దులై పనిచేయాలని సూచించారు. పరిగి నియోజకవర్గంలో ప్రధాన రహదారులు అయినటువంటి షాద్నగర్, వికారాబాద్, రంగారెడ్డి పల్లి లాంటి రోడ్లకు 320 కోట్లతో మంజూరు అయ్యి అభివృధి పనులు అవుతున్నాయని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంక్షేమ పథకాలు, యువ వికాసం లాంటి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని, పరిగి నియోజకవర్గంలో విద్యా వ్యవస్థలు అభివృద్ధి చేయటానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాని అభివృధి చేయడం తనవంతు కృషి చేస్తానని, సంస్థాగత నిర్మాణం త్వరలో అన్ని స్థాయిలో పూర్తి చేస్తామని తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన వ్యక్తికి తీవ్ర గాయాలు





తాండూర్ మే 21 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన బుర్ర దత్తు అనే వ్యక్తి గ్రామం నుంచి బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం నెంబర్ ఏపీ 37 బిపి 1832 గలదానిపై తాండూర్ వెళ్తుండగా డైమండ్ వే బ్రిడ్జి దగ్గర ఎలాంటి హెచ్చరికలు లేకుండా రోడ్డుపై లారీని పార్కింగ్ చేశాడని బాధితుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లారీ నెంబర్ టిఎస్ 52 ఏబి 6420 గల దానిని అట్టి లారీ డ్రైవర్ తన లారీని నిర్లక్ష్యంగా రోడ్డు మీద ఆపడంతోనే తన బావ దత్తు రోడ్డుపై వస్తున్న క్రమంలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా పార్క్ చేసి ఉన్న లారీని వెనకాల నుంచి ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు అయినట్లు గాయలకు గురైన కుటుంబం సభ్యులు ఫిర్యాదులో పేర్కన్నట్లు ఎస్సై వివరించారు. గమనించిన స్థానికులు తీవ్ర గాయాలకు గురైన వ్యక్తిని తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు చెప్పారు. గాయలకు గురైన దత్తు కుటుంబ సభ్యుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ కి.శే రాజీవ్ గాంధీ వర్ధంతి



కుత్బుల్లాపూర్ మే 21 (ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచు పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మాజీ ప్రధాని స్వర్గీయ కి.శే రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుల మల వేసి ఘణ నివాళుల్పించిన కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అంనతరం హన్మం తన్న మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయన దేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, న్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, న్ఎంసి మహిళ అధ్యక్షు రాలు కడియాల ఇందిరా మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈజీఎస్. రాజీవ్ యువ వికాసం

- ఇంద్రమ్మ ఇండ్లు పథకాల అమలుపై సమీక్ష సమావేశం
- ఎంపీడీవో రమేష్ బాబు






కల్హేర్ 21 మే ప్రజాజ్యోతి : సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన. పౌర మిత్రుల సంబంధించి వారపు సమీక్ష సమావేశం నిర్వహించారు కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ, ఏం ఓ అర్ డి.బృందం పర్యటన, ఇంద్రమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు అమలు తీరు పై సమీక్ష, పారిశుధ్యం, తాగునీటి సమస్యలు మరియు గ్రామపంచాయతీ స్థాయిలోని .మురికి కాలవల్ల పరిశుభ్రత దోమల నివారణ పై అవగాహన కాలం చెల్లిన పురాతన కట్టడాల నిర్వహణ సమీక్ష వాటి యొక్క భద్రతపై అవసరం ఉంటే వాటిని కూల్చేయడానికి తగు జాగ్రత్తలు సమీక్ష ఇతర సమస్యలు ఎఫ్. ఏ., టి. ఏ., ఈసీ/ఏపీ ఓ %ఇ% పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించి చైతన్యవంతం చేయడానికి మార్గములను ఎంచుకోవాలని అన్ని రకాల అవసరాలకు సద్వినియోగం చేసుకోవడానికి ఉన్నంత అధికారులు సలహాలు స్వీకరించి పనులను పూర్తి చేయడానికి పూర్తి సహకారం అందించగలరని ఎంపీడీవో రమేష్ బాబు తమ సహాయ సిబ్బంది మరియు పంచాయతీ కార్మికులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు.

## సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





నందిగామ, మే 21(ప్రజాజ్యోతి) : భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోనీ ఫరూఖ్ నగర్ బాలికల పాఠశాల వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ...దేశం లో సాంకేతిక విప్లవం రావాలని నూతన శకానికి శ్రీకారం చుట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలలో, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వ%ళి%, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,, రఘు నాయక్, జ్బమద్ ఖాన్,అందే మోహన్,సాయి వంశీ, హరినాథ్ రెడ్డి, ఇబ్రహీం, మురళి మోహన్, కొప్పునూరి ప్రవీణ్,రాజేష్ గౌడ్,ఖదీర్, మాధువలు,అర్జున్, సీతారాం, నవీన్, ఖదీర్, మంగ అశోక్, నీరటి వాసు, మన్నే రవి, రాజు,గంగమోని సత్తయ్య, సాయి కుమార్, శేకారప్ప, రవితేజ, ముబారక్ అలీ ఖాన్,బచ్చలి నరేష్, విగ్నేష్ రెడ్డి, శంకర్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి గాంధీ కుటుంబమే మాత్రమే రక్ష


- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పర్యవేక్షణలో రాజీవ్ సర్కిల్ (నెక్సస్ మాల్) వద్ద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నరసింహ, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బచ్చు మళ్ళీ, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, బండి సుధ, విజయలక్ష్మి, సరోజ, నియోజకవర్గ నాయకులు, నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

- భారత్‌లో సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ...
- ఆ మహనీయుడి సేవలు మరువలేనివి...
- నీలం మధు ముదిరాజ్... - చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి ....




పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మే21) : దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను అగ్రగామిలో నిలిపిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.

## గణిత పరిశోధనకు లక్ష్మీ దీప్తికి పీహెచ్.డి

- నానోఫ్లూయిడ్ ప్రవాహ నమూనాలపై విస్తృత అధ్యయనం



పటాన్ చెరు.మే 21:(ప్రజాజ్యోతి) : గీతం యూనివర్సిటీ, హైదరాబాద్ క్యాంపస్ గణిత శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి పీహెచ్.డి. పట్టా కోసం అరత సాధించారు. "నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా మరియు విశ్లేషణ" అనే అంశంపై ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ గతి శాస్త్ర (ఫ్లూయిడ్ డైనమిక్స్) రంగాలకు వినూత్న దోహదం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన గీతం గణిత విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్. శ్రీనివాస రాజు బుధవారం ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు. లక్ష్మీ దీప్తి తన పరిశోధనలో 4వ ఆర్డర్ రంజ్–కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్, మ్యాట్‌ల్యాబ్ మరియు మాథమెటికా వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్ సిమ్యులేషన్ లను వినియోగించి విశ్లేషణలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ముఖ్యంగా ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియల్లో వినియోగించే మోడలింగ్, సిస్టమ్ ఆప్టిమైజేషన్‌లకు విలువైన అంతర్ దృష్టిని అందించగలవని వివరించారు. ఆమె ఈ పరిశోధనలో భాగంగా ఆరు పబ్లికేషన్ లు ప్రముఖ అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురించారని తెలిపారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి విజయం పట్ల గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డా.ఎం. రెజా, ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ విజయం గీతం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న నాణ్యమైన అకాడమిక్ ప్రమాణాలు, పరిశోధన ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్ సైంటిఫిక్ నాయకత్వాన్ని పటిష్టంగా అభివృద్ధి చేయడంలో గీతం చూపిస్తున్న అచంచల నిబద్ధతను ఈ అవకాశం ప్రతిబింబిస్తోందని అభిప్రాయపడ్డారు.

# దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ

- సరికొత్త చరిత్రను దేశం లిఖించేలా అడుగులు వేసిన రాజీవ్ గాంధీ ఎప్పటికీ చిరస్మరణీయుడే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



21 మే ప్రజాజ్యోతి : దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి.. ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్ బి కాలనీ లోని రాజీవ్ సర్కిల్ దగ్గర డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్య అతిధులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన రాజీవ్ గాంధీ. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేక పోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగం వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు అని, 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి అన్నారు. భారత్‌లో సాంకేతిక విప్లవానికి ఆరాద్యుడైన రాజీవ్ గురించి ఎంత చెప్పిన తక్కువే, ఇప్పుడు మనం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌ను అనుసరిస్తున్నామంటే అందుకు నాడు సాంకేతిక రంగానికి రాజీవ్ గాంధీ వేసిన బీజాలే కారణం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారు అని, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, సంజీవ్ రావు, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, తూము సంతోష్, అరవింద్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణింద్ర, సుధాకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గంధం ఏసు రాజు, సప్పిడి భాస్కర్, నర్సింహా యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, మారుతీ, భారతమ్మ, జోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, బండి సుధా, మధు మోహన్, అనిల్ యాదవ్, పొడుగు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాషాయమైన కొండగట్టు

### రామనామ స్మరణతో మారుమోగిన అంజన్న క్షేత్రం

మల్యాల ( మే 21 )ప్రజా జ్యోతి:
కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రం భక్తుల మాలదారుల (స్వాముల) రాకతో కాషాయ మయంగా మారింది. మంగళవారం సాయంత్రం కొండగట్టు గుట్ట పైకి చేరుకున్న మాలాదారులు బుధవారం ఉదయం నుండి క్యూలైన్లలో బారులు తీరారు. కొండగట్టు ఆలయ పరిసర ప్రాంతాలు రామనామ స్మరణతో మారుమోగుతోంది . స్వాముల మాల విరమణ మండపం, కేశఖండన, కోనేరు,ప్రసాద కౌంటర్లు భక్తులతో కిటకిటలాడాయి.



హనుమాన్ పెద్ద జయంతి రెండవ రోజు కావడంతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ , హోమం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన ,మంత్రపుష్పం వంటి పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. రద్దీకి తగ్గట్టుగా ప్రసాదము లడ్డు పులిహోర తయారు చేస్తున్నట్లు, మొబైల్ వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా వసతి సౌకర్యాలు, ఆలయ పరిసరాల పరిశుభ్రత సానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీ కాంతారావు తెలిపారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది కలగకుండా బొజ్జ గణపయ్య ఆలయం వద్ద పార్కింగ్ స్థలాన్ని కేటాయించి వాహనాలను అక్కడే నిలువరించే ప్రయత్నం చేస్తున్నట్లు మల్యాల సీఐ నీలం రవి తెలిపారు.

## వైభవోపేతంగా జరిగిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే-21:
సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో




జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.
తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక యన్.మానస, రేణుక యాకయ్య గార్ల ఏకైక పుత్రుడు యమ్. రాజేష్ కళ్యాణం బుధవారం రోజున ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణు టి ఎన్ జి ఓ అధ్యక్షులు బొంకురి శంకర్ .జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేడు పెళ్లి చేసుకున్న నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

## భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి

కోనరావుపేట: మే.21(ప్రజా జ్యోతి)
డిజిటల్ ఇండియా కంప్యూటర్ విప్లవ పితామహుడు ఆధునిక భారతదేశానికి మూలం భారతరత్న గౌరవ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతినీ



పురస్కరించుకొని కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పలు హోదాలు కలిగిన నాయకులు కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ ప్రభాకర్ లింబయ్యా ప్రకాష్ బొర్రా రవీందర్ బోయినీ దేవరాజ్ లింబయ్య రమేష్ రెడ్డి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు




చొప్పదండి, మే 21(ప్రజా జ్యోతి):
తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపుమేరకు చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. గత నాలుగు నెలల నుండి మొత్తం 51 మంది సేవాదళ్ సభ్యులు సేవలో పాల్గొన్నారు. ఇప్పటికే మూడు బ్యాచ్లు వెళ్లి రాగా ఇప్పుడు నాలుగో బ్యాచ్ సేవలో పాల్గొని బుధవారం తిరిగి వచ్చిందని సేవాదళ్ ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి తెలిపారు. 12 మంది సభ్యులు గల నాలుగో బ్యాచ్ గత ఏడు రోజులుగా శ్రీవారి సేవలో పాల్గొన్నారనీ వివరించారు. కార్యక్రమంలో గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం పద్మ శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కవిత జగన్నాథరెడ్డి, కళ్లెం స్వప్న ,పాక మీనాక్షి, లోక సునంద, గడ్డం లత, గడ్డం వెంకటరమణ, కళ్లెం అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

### జూన్ 2 నాటికి రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు

### కాల్వ మరమ్మత్తు, చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలి

### గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే -21:
గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని,



కాలువలలో నీటి ప్రవాహకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా



అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేద్దాం

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి, మే 21 ( ప్రజా జ్యోతి):
ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున జరుగుతున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి కార్యదర్శి చేపూరి సత్యనారాయణ కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చేపడుతున్న ఈ ఏక్తా యాత్రలో హిందూ సమాజం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో, ఆటోలకు వాల్ పోస్టర్లు అంటించారు. అనంతరం మాట్లాడుతూ ప్రప్రదమంగా కరీంనగర్ లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు, ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటిత శక్తి కి దిక్సూచిగా మారిందని అన్నారు. రేపు జరిగే ఈ యాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, కరీంనగర్




పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమై పట్టణంలోని పుర వీధుల గుండా ఈ యాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేసి హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్, అర్థవెల్లి శ్రీనివాస్, సిరిపురం గంగారాం, సులువు సంతోష్, బొల్లం సాంబమూర్తి, కుమార్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యతను చాటి చెప్పాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి, మే 21(ప్రజా జ్యోతి):
కరీంనగర్లో గురువారం నిర్వహించే హిందూ ఏక్తాయాత్రకు హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటి చెప్పాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో భజన మండలి భక్తులు హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



హాజరై మాట్లాడుతూ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి హనుమాన్ జయంతి ర్యాలీ కొనసాగుతుందనీ తెలిపారు.ర్యాలీకి పీఠాధిపతులు, ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు నృత్య కళాకారులు హాజరవుతారనీ అన్నారు. కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య, రామడుగు ప్రశాంత్, ఆమనగంటి మహేష్, పాలమకుల వెంకటేష్ , చిర్ర మల్లేశం, మునిగాల తిరుపతి , కోట ప్రకాశ్ ,గుజ్జుల జగన్ రెడ్డి, కంకణాల సంతోష్ , రేవెల్లి మధు, రాముడు, ప్రవీణ్ , కస్ప చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

### - జిల్లా ఆసుపత్రి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే - 21:
క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత 4 సంవత్సరాలుగా గర్భ సంచిలో గడ్డ తో ఇబ్బంది పడుతున్న మైనారిటీ మహిళకు. నేడు రక్తహీనత మరియు ఫిట్స్ ఉన్న విజయవంతంగా డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీధర్ డా షౌరయ్య నిర్వహించారని ఆయన తెలిపారు. ఇలాంటి శాస్త్ర చికిత్సలు పెద్దపల్లి మాత శిశు హాస్పిటల్ లో నిర్వహిస్తున్నామని ,అవసరం ఉన్న ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రాథమిక ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ

కోనరావుపేట: మే.21(ప్రజా జ్యోతి)
తెలంగాణ మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించారు ఈనెల 25 వరకు ఐదు రోజుల పాటు 74 మంది ఉపాధ్యాయులు ఇట్టి శిక్షణ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందుతున్నట్లు మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు పునరంకితం కావాలని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని నాణ్యమైన చదువు వల్ల మాత్రమే వారి జీవితాన్ని మార్చుకునే అవకాశం ఉందని అన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్య అందుతుందనే భరోసాతోని తల్లితండ్రులు కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- విద్యార్థుల నమోదు పెంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మే 21, (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐదు




రోజుల శిక్షణా కార్యక్రమం కొత్తపెల్లిలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు.
బుధవారం ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు విద్య నేర్పడంతో పాటు విభిన్నమైన కొత్త అంశాలను వారు కూడా నేర్చుకోవడం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నదని, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా చూడాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల దశ విద్యార్థులకు పునాది వంటిదని, విభిన్న నైపుణ్య మెళకువలతో ఉపాధ్యాయులు వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. అప్పుడే వారు భవిష్యత్తులో రాణించగలరని తెలిపారు. పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ట్రైనింగ్ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని, సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. గురువులు విద్యార్థులకు సంరక్షకులని, వారిని సన్మార్గంలో నడిపించాలని అన్నారు. సేవా దృక్పథంతో కూడిన ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని తెలిపారు. ప్రైవేటు ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా సెయింట్ జార్జ్ పాఠశాలలో సుమారు 60 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాస్కెట్ బాల్, స్విమ్మింగ్ బుక్ రీడింగ్ లలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ బ్యూరో, మే 21,0 (ప్రజాజ్యోతి)
హనుమాన్ జయంతి పురస్కరించుకొని కేంద్రం మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యం లో నిర్వహించబోయే హిందూ



ఏక్తా యాత్ర కార్యక్రమం పోస్టర్ టీం పి ఎస్ పి కే కరీంనగర్ ఇంచార్జి బుర్ర అజయ్ బబ్లు గౌడ్ ఆధ్వర్యం లో కేంద్రం మంత్రి బండి సంజయ్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేకూర్చుతామని తెలియజేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ సునీల్ రావు, అఖిల భారత సాయి ధరమ్ తేజ్ యువత అధ్యక్షులు కాస రాజు, మామిడి శివ రామకృష్ణ, కరుణాకర్, మాధవమోహన్, జనార్దన్, ఉదయ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక రంగ పితామహుడు రాజీవ్ గాంధీ: పగడాల మంజుల

**కారే పల్లి, మే21,ప్రజాజ్యోతి:**
సింగరేణి మండల కేంద్రంలో బుధవారం భారతదేశ మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి, మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల



కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ భారతదేశ 6 వ ప్రధానమంత్రిగా, ఆనాడు యువ నాయకుడిగా, దేశానికి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పనలో, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశంలో అన్ని రంగాల్లో ముందు ఉంచే క్రమంలో టెక్నాలజీ కంప్యూటర్స్, మొబైల్ నెట్వర్కింగ్, లాంటి అనేక మైనటువంటి శాస్త్ర సాంకేతికలను భారతదేశానికి పరిచయం చేసిన ఆద్యుడిగా,భారతరత్న రాజీవ్ గాంధీ భారతదేశ చరిత్ర పుటలో నిలిచిపోయరనిఅన్నారు. వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా ఎప్పుడు సమాజ సేవలో ముందు ఉంటారని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, గూగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, ఎండి హనీఫ్, ధరావత్ వినోద్ నాయక్, ఈసాల ఛాయాదేవి, రూపల నాయక్, షఫీ, గుగులోత్ హర్ష నాయక్,తాడ్వాయి రాములు, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో సిపిఐ గ్రామశాఖల ఎన్నిక

కారేపల్లి, మే21, ప్రజాజ్యోతి:
సింగరేణి మండలంలో భాగ్యనగర్ తండా సిపిఐ గ్రామ శాఖ మహాసభ ఉసిరికాయలపల్లి మహిళా సమైక్య గ్రామ మహాసభ బుధవారం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. భాగ్యనగర్ తండా గ్రామ శాఖ కార్యదర్శిగా ఇస్లావత్ బావుసింగ్ తో పాటు





11 మందితో కౌన్సిల్ ఏర్పాటు అయిందని అదేవిధంగా ఉసిరికాయల పల్లి మహిళా సమైక్య గ్రామ శాఖ కార్యదర్శిగా జక్కుల కోటమ్మ తో పాటు ఆరుగురు సభ్యులతో కౌన్సిలింగ్ ఎన్నుకున్నట్టు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతా దేవి, రావి శివరామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబు మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### సింగరేణి మండల అధికారులు

**కారేపల్లి, మే 21, ప్రజాజ్యోతి:**
ఈనెల 24 వ తారీకు శనివారం నాడు వైరా లో జరుగు జాబు మేళాను మండల యువత సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ కంపెనీ వారి ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు




నాయక్ సారధ్యంలో నిర్వహించు జాబు మేళాను సింగరేణి మండల యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జి. సురేందర్, ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఎంపీఓ ఎం. రవీంద్ర ప్రసాద్ లు బుధవారం మండల స్థాయి అధికారుల సమావేశంలో అన్నారు. వారి సందర్భంగా మాట్లాడుతూ మండల నిరుద్యోగ యువతకు ఈ అవకాశం సువర్ణ అవకాశమని మండలములోని ప్రతి నిరుద్యోగ యువత ఉద్యోగాల అవకాశ కొరకు దూర ప్రాంతాలకు వెళుతున్నారు. అలా దూర ప్రాంతాలకు వెళ్ళకుండా మన ఎమ్మెల్యే మన దగ్గరే 80 ప్రైవేటు కంపెనీలతో 5000 ఉద్యోగ నియామకాల కొరకుఈ జాబు మేళ కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పూర్తి ఉచిత భోజన వసతులతో ఏర్పాటు చేశారు. ఈ జాబు మేళాకు వెళ్లే యువతకు మన మండలం నుంచి ఉచిత బస సౌకర్యం కల్పించారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని వారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాలలో గ్రామస్థాయి అధికారులు కలిసికట్టుగా గ్రామంలోని నిరుద్యోగ యువతకు తెలియపరచి వారందరూ జాబు మేళాకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్ దయామని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎంఈఓ డి. ఏసుదాసు, మండల ప్రభుత్వ అధికారి బి. సురేష్, ఏపీవో, బి. కోటేశ్వరరావు, వెలుగు సిబ్బంది తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శిక్షణతోనే నాణ్యమైన విద్యాబోధన

### దుమ్ముగూడెం విద్యాశాఖాధికారి సమ్మయ్య

**భద్రాచలం , మే 21, ప్రజాజ్యోతి :**
శిక్షణతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని దుమ్ముగూడెం విద్యాశాఖాధికారి సమ్మయ్య అన్నారు. దుమ్ముగూడెం జడ్పీ హెచ్ ఎస్ నర్సాపురం పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడం ద్వారా పాఠశాలల్లో విద్యాబోధన మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు.



విద్యార్థులకు సులభ రీతిలో అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. మెరుగైన విద్యా బోధనతోనే వచ్చే ఏడాది ఫలితాల్లో జిల్లాలోనే దుమ్ముగూడెం మండలం మొదటిస్థానంలో వచ్చేలా కృషిచేయాలని అన్నారు.

# సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
### ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి పార్టీ శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి, కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ



మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని,ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు.మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మదూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్న, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసిపి రమణమూర్తి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ ..బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో



చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# అన్నీ సోషల్ మీడియాలోనే..

### సూక్తులు, విమర్శనాస్త్రాలు, ఆధ్యాత్మిక సంబంధ విషయాలు
### వ్యక్తిగత ప్రతిభ చాటి చెప్పేందుకు అదే వేదిక
### స్టేటస్ లు, స్టోరీలతో హల్ చల్

భద్రాచలం , మే 21, ప్రజాజ్యోతి :
కొందరు రోజులో నాలుగైదు సార్లైనా స్టేటస్, స్టోరీలు మార్చుతున్నారు. వారు పెట్టిన పోస్టును ఎంత మంది చూశారు? ఎవరైనా ప్రతి స్పందించారా? అని ఆతృతగా వెతుకుతున్నారు.

**సమాచారాన్నిఇచ్చి పుచ్చుకోవడానికి సోషల్ మీడియా ఇప్పుడు పలు విషయాలకు వేదికగా మారింది. కొందరు ఉదయం లేవగానే సూక్తులు పోస్టు చేస్తారు. మరికొందరు విమ ర్శనాస్త్రాలు ఎక్కుపెడతారు. ఇంకొందరు రోజును బట్టి ఆధ్యా త్మిక వివరాలు పెడుతుంటారు. వ్యాపార ప్రకటనలకూ ఇదే వేదికను ఉపయోగించుకుంటున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటు లోకి వచ్చిన తర్వాత ప్రజల జీవనశైలి మారింది. ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడం పెరిగిపోయింది. అందులోనూ స్టేటస్, స్టోరీల్లో బర్త్ నుంచి మొదలుకుని ప్రతి విషయాన్ని పంచు కుంటున్నారు.**

### ఇట్లు.. మేము బాగున్నాం..

ఇప్పుడున్న బిజీ లైఫ్ లో బంధువులు, స్నేహితులకు కనీసం ఫోన్లు చేసి యోగ క్షేమాలు తెలుసుకునే సమయం ఉండటం లేదు. ఏదైనా కార్యక్రమంలో కలిసినప్పుడు హాయ్.. బాయ్ అన్నట్లుగా ఉంటుంది. కనీసం పిల్లలు, కుటుంబ పరిస్థితులు గురించి అడిగేవారు కాని, చెప్పేవారు లేరు. వీరికి స్టేటస్, స్టోరీలు ఒక మాధ్యమంగా మారాయి. ఉదాహరణకు ఏదైనా విహార, శుభకార్యాలు, తీర్థయాత్రకు వెళ్లారంటే అందుకు సంబంధించిన ఏ రోజుకు ఆ రోజు ఫొటోలు సమయంతో సహా కుటుంబ సభ్యులంతా ఉండే ఫొటోలు పోస్టు చేసి ఆనందిస్తున్నారు. ఆ పోస్టులను చూసిన వారు ఫలానా వారు ఫలానా ఊరికి యాత్రకు వెళ్లినట్లు ఉన్నారని వెంటనే గ్రహిస్తారు. మరికొందరు వారికి ఏదైనా చెడు జరిగిందంటే ఉదాహరణకు రోడ్డు ప్రమాదమో లేదా ఇతర ప్రమాదాలు, ఆరోగ్యం బాగాలేక పోయినా వారి స్థితిని తెలియజేస్తే ఇతరుల సానుభూతిని పొందేందుకు పోస్టు చేస్తూ ఉంటారు. పోస్టు చూసిన వారు అయ్యో వారికి ఆరోగ్యం బాగాలేదా అని తెలుసుకుని స్వయంగా వెళ్లడమో లేదా ఫోన్ చేసి పరామర్శించడమో చేస్తున్నారు. జన్మదినం, వివాహ వార్షికోత్సవం, ఇతర విషయాలు స్టేటస్, స్టోరీల్లో పోస్టు చేస్తుండడంతో వారికి తెలిసిన వారు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చాలా మంది తమ వ్యక్తిగత ప్రతిభ చాటడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారు. ఎందులోనైనా వారు ప్రతిభ సాధించి ఉంటే అప్పటికప్పుడు వీడియో తీసి పోస్టు చేస్తున్నారు. ఈ పోస్టును చూసిన వారు అభినందనలతో ముంచెత్తుతున్నారు. దీనివల్ల మానసికానందం పొందుతున్నారు.



### వ్యాపార ప్రకటనలకు..

వ్యాపారభివృద్ధికి ఇప్పుడు సోషల్ మీడియా ఒక వేదికగా మారింది. అందులో అందరూ ఎక్కువగా చూసే వాట్సాప్ స్టేటస్ ను చాలా మంది వ్యాపారులు తమ వ్యాపారాభివృద్ధి కోసం ఉపయోగించుకుంటున్నారు. వ్యాపారం గురించి బ్రోచర్లు ముద్రించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఆయా వస్తువుల వివరాలు, వాటిలోని ఫీచర్లు, ధర గురించి అందులోనే పోస్టు చేస్తుండటంతో చూసిన చాలా మంది వెంటనే సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి వస్తువును కొనుగోలు చేస్తున్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా మా ఇంటి మణిదీపం

### ఆడబిడ్డ తల్లిదండ్రులను సన్మానించిన అధికారులు.

**కూసుమంచి మే 21 ప్రజా జ్యోతి**
మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కాసాని చిన్న నివాసంలో ఘనంగా మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డ పుట్టిన ప్రతి ఇంటిలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించాలని,





ఆ ఇంట్లో పండుగ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశానుసారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాసాని సౌజన్య-కమల్ కుమార్ దంపతులకు రెండవ ఆడపిల్ల జన్మించడం వలన వారిదంపతులను,వారి కుటుంబ సభ్యులను జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండలం ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, సువర్చల, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, అంగన్ వాడీ టీచర్స్, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, గ్రామంలో ఉన్న పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలోఅదనపు కలెక్టర్, డిఆర్డిఓ విద్యాచందన పర్యటన

### విద్యార్థుల యూనిఫామ్ కుట్టు మిషన్ల కేంద్రాన్ని పరిశీలన

**టేకులపల్లి, మే21, ప్రజాజ్యోతి :**
మండలంలో జిల్లా అదనపు కలెక్టర్, డిఆర్డిఓ విద్యాచందన బుధవారం పర్యటించి, ఆంజనేయపాలెం గ్రామంలో విద్యార్థుల యూనిఫామ్ కుట్టు మిషన్ల కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన కొలతల రిజిస్టర్ ను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థి వారిగా కొలతలు సేకరించార లేదా అని సెంటర్ నిర్వాహకులను అడిగి వారు తెలుసుకున్నారు. కుట్టిన దుస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి విద్యార్థికి యూనిఫామ్ మీద పేరు తప్పనిసరిగా ట్యాగ్ వేసి రాయాలని వారికి సూచించారు. షర్ట్ క్లాత్ ను వెంటనే విద్యాశాఖ అధికారుల తో సమన్వయం చేసుకుని వారి నుండి క్లాత్ ను సేకరించి త్వరగా పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. జూన్ 2వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు యూనిఫామ్ అందజేయాలని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి లో భాగంగా మహిళలకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పగించటం ద్వారా మహిళలకు గౌరవం పెరిగిందని వారు అన్నారు. దానివల్ల గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్థానిక టైలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవికుమార్, సీసీ నాగమణి, నాగేశ్వరరావు,శిరీష, వీరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, మే 21, ప్రజాజ్యోతి :**
దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి



సారి కంప్యూటర్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని, ఆనాడు కంప్యూటర్లను భారతదేశానికి పరిచయం చేసి ఎంతోమంది యువకుల జీవితాల్లో వెలుగు నింపిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ఒకవైపు పార్టీని మరోవైపు ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, అలాంటి వ్యక్తిని దేశ విద్రోహులు కుట్రలు, కుతంత్రాలు చేసి బాంబులతో దాడి చేసి హత్య చేయడం జరిగిందన్నారు. రాజీవ్ గాంధీ మన మధ్య లేకపోయినా వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు మండల రాము, జాఫర్, సుదర్శన్ కోరి, జీవి భద్రం, నందకిషోర్, పర్రె శ్రీను, గుండంపల్లి సతీష్, ఆజామ్, ఇమామ్, కుమ్మరి కోటయ్య, యాకుబ్, సలీమ్, శంకర్, సువర్ణపాక సత్యనారాయణ, పడిదల నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

మొదటిపేజీ తరువాయి..

ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభ మయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్ట బోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు. బలూచిస్తాన్ చాలా కాలంగా పాకిస్థాన్?కు అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. ఇక్కడి వేర్పాటువాద శక్తులు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాన్ని కోరుతున్నాయి. ఈ క్రమంలో అనేకసార్లు పాకిస్థాన్ సైన్యాన్ని, పలువురని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య భారీగా పెరగడం విశేషం. ఈ క్రమంలోనే బలూచిస్తాన్‌లో జరిగిన ఈ ఆత్మాహుతి దాడి పాకిస్థాన్ అంతర్గత భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతం బలోచ్ వేర్పాటువాదులకదలికలతో దద్దరిల్లిపోతోంది. ముఖ్యంగా బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేరుతో విప్లవకారులు పదే పదే పేలుళ్లు, కాల్పుల ద్వారా ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిల్లా అబ్దుల్లా నగరంలోని మార్కెట్ వద్ద కార్ బాంబ్ పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఒక్కటే కాదు, మార్చిలో జరిగిన ఘోర ఘటనలో, ఓ రైలు పై దాడి చేసి 33 మందిని, ప్రధానంగా సైనికులను హతమార్చింది.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం



పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

## సూట్‌కేసులో మహిళ మృతదేహం

బెంగళూరు,మే21(ప్రజాజ్యోతి):
బెంగళూరు నగర శివార్లలో బుధవారం ఉదయం అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నగర శివార్లలోని చందాపుర ప్రాంతంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఓ సూట్‌కేస్ అనుమానాస్పదంగా పడి ఉంది. ఆ సూట్‌కేస్‌లో ఓ మహిళ మృతదేహం ఉండడంతో అందరూ నివ్వెరపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బెంగళూరు నగర శివార్లలోని అనేకల్ తాలూకా పరిధిలోని చందాపుర రైల్వే బ్రిడ్జ్ సమీపంలో బుధవారం ఉదయం ఓ సూట్‌కేసును స్థానికులు గుర్తించారు. రైల్వే ట్రాక్ పక్కన పడి ఉన్న ఆ సూట్‌కేస్ కాస్తా అనుమానాస్పదంగా ఉండడంతో వెంటనే స్థానిక సూర్యానగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో ఓ మహిళ మృతదేహం ఉండటంతో వారు నివ్వెరపోయారు.

## నది జలాల పంపకాలలో తెలంగాణకి అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగురాష్ట్రాలకి 811 టి యమ్ సి లు కేటాయించగా 512 టి యమ్ సి(66%) లు ఆంధ్రకి 299 టి యమ్ సి లు (34%) తెలంగాణ కి అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేసారని మన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా నేను నిపుణులు, న్యాయ కోవిద్దుల సలహాలు తీసుకొని కృష్ణ జలాల పంపకం లో 70 % తెలంగాణకి తీసుకొచ్చేలా కేసు రిఓపెన్ చేపించి ట్రిబ్యునల్ కి ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు.పాలమూరు రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిషబ్దంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38,000 కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవ్వెళ్ల ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టగా దానిని రద్దు చేసి మెడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అవే నిదులతో కృష్ణ నది పై భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, డిండి, ఎస్ ఎల్ బి సి టన్నెల్ అలాగే గోదావరి పై దేవదుల, సీతారామ ప్రాజెక్టు లు పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు.నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేసామని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మరల మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకి ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకారణం చేయటం జరిగిందని ఈ స్కీం ద్వారా 1450 కోట్ల రూపాయలతో మఠంపల్లి మండలంలో 20500 ఎకరాలు,మేళ్లచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగు లోకి తీసుకొని రావటం జరుగుతుందని 2026 ఆగస్టు నాటికో పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా నాగార్జున సాగర్ లో నీరు లేకపోయినా కృష్ణ నది నుండి నీరు ముక్త్యాల కాల్వలో నీరు ఎత్తిపోసి రైతులకి సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల



రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ, హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకి చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులో కి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ మూడు స్కీం ల్ ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ చేస్తే రైతు కి న్యాయ బద్దంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు.ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకి రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలనీ సూచించారు.పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ని, ఆర్డీవో లకి తెలిపారు.ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియజేయాలనీ సూచించారు తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి సంబంధించిన రైతుల నుండి భూ సేకరణ పనులు పూర్తి చేసి , నష్టపరిహారం అందజేసి ఇరిగెషన్ అధికారులకు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

మొదటిపేజీ తరువాయి..

సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్



కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## పాలమూరు-రంగారెడ్డిలపై సీబీఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్సకు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు.'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు. బీహెచ్‌ఈఎల్? కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని, ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారని సుప్రీం కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు నాగం జనార్ధన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

# కుంట్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు యువకులు దుర్మరణం

### ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చిన యువకులు

### మృత్యువుతో పోరాడుతున్న మరో యువకుడు

### కుంట్లూరులో అలుముకున్న విషాద ఛాయలు

అబ్దుల్లాపూర్ మెట్టు మే 21 (ప్రజా జ్యోతి)
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు



గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటన స్థలంలోనే ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలై యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కన్న కొడుకులు వృద్ధాప్యంలో తమకు అండగా ఉండే తమ ఆలనా పాలన చూస్తూ తమను పున్నామ నరకం నుండి తప్పిస్తారని భావించిన ఆ తల్లిదండ్రులకు ఆ కొడుకులు పుత్ర శోకాన్ని మిగిల్చారు. నింగికే నిచ్చెన వేసే వయస్సు వారిది, బుధవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో కుంట్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), మరో విద్యార్థి చుంచు త్రినాద్ రెడ్డి (24) చుంచు వర్షిత్ రెడ్డి (23), అలిమేటి పవన్ కళ్యాణ్ రెడ్డి (24) స్నేహితులందరూ కలిసి పసుమాముల గ్రామం నుండి కుంట్లూరు వైపు తమ స్కోడా కారులో (ఎంహెచ్02 డీజీ0771) వస్తున్నారు. కుంట్లూరు గ్రామంలోని నారాయణ కళాశాల (బాసర క్యాంపస్) సమీపంలో ఏఈజిఐఎస్ ఎల్పిజి బంక్ వద్దకు



రాగానే అ దే సమయంలో కుంట్లూరు నుండి పసుమాముల వైపు వెళుతున్న డీసీఎం వాహనం (టీఎస్07 యూకే 2664) ఎదురుగా వచ్చి రెండు బలంగా ఢీకొన్నాయి,దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న పిన్నింటి చంద్రసేనారెడ్డి తోపాటు చుంచు శ్రీనాథ్ రెడ్డి, చుంచు వర్షిత్ రెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. తీవ్ర గాయాల పాలైన మరో యువకుడు పవన్ కళ్యాణ్ రెడ్డి తలకు,కడుపులో తీవ్ర గాయాలు కావడంతో హయత్ నగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్ కు తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాగా ప్రమాదం జరిగినచోట రోడ్డు మలుపు తిరిగి ఉండడంతో ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం గమనించకపోవడంతో తమ కారు వేగాన్ని అదుపు చేయలేక డీసీఎం వాహనానికి ఢీకొట్టినట్లుగా సీసీ కెమెరా లో రికార్డు అయినా దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుంట్లూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.కాగా డీసీఎం వాహనం డ్రైవర్ పెద్ద అంబర్ పేట్ కు చెందిన ఖానాపురం ఆంజనేయులుగా తెలుస్తుంది. తమ పిల్లల మరణానికి సదరు డీసీఎం డ్రైవర్ అతివేగమే కారణమని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని కందాల రవీందర్ రెడ్డి అనే వ్యక్తి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో..

మొదటిపేజీ తరువాయి..

కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని



విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

## ఆపరేషన్ సిందూర్‌తో చైనాతో పాక్ మరింత బంధం

మొదటిపేజీ తరువాయి..

మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మంగళవారం చైనాలో వాంగ్ యితో పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సమావేశం తర్వాత చైనాతో వాణిజ్య ఒప్పందం ప్రకటించారు. చైనాతో జరిగిన సమావేశంలో ఆర్థిక ఒప్పందాన్ని బలోపేతం చేయడమే కాకుండా, చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ఆఫ్ఘనిస్తాన్‌కు విస్తరించాలని కూడా నిర్ణయించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీనితో పాటు, రెండు దేశాలు స్థిరత్వం, శాంతిని కాపాడుకోవడంపై కూడా చర్చించాయని



వెల్లడించింది. వాణిజ్యం, పెట్టుబడి, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ఇతర రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి చైనా, పాకిస్థాన్ అంగీకరించాయని పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భేటీలో సిపెక్ విస్తరణపై నిర్ణయం తీసుకున్నట్లు పాక్ విదేశాంగశాఖ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ మంత్రి చేపట్టిన తొలి చైనా యాత్ర ఇదే. 'పాకిస్థాన్, చైనా, అఎ÷-గానిస్థాన్‌లు ప్రాంతీయ శాంతి, సుస్థిరత అభివృద్ధికి కట్టుబడి ఉంటాయి. దౌత్య సంబంధాలు కొనసాగించడం, కమ్యూనికేషన్లను బలోపేతం చేసుకోవడం, అభివృద్ధి వంటివే కీలకమైనవి. చైనా-పాక్ ఆర్థిక నడవాను అఎ÷-గానిస్థాన్ వరకు పొడిగించేందుకు అంగీకరించారు' అని దార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాగా.. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్ లోని గ్వదర్ వరకు సాగే సిపెక్ చాలా కీలకమైందని చెబుతున్నారు. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధు శాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్‌లో భాగంగా గ్వదర్ రేవు నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే చైనా నౌకలు మలక్కా జలసంధిపై ఆధారపడటం తగ్గిపోతుందని చెబుతున్నారు. అయితే దీనిని భారత్ పూర్తిగా వ్యతిరేకించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967